

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 252 శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



### కుంభకోణాల చరిత్రలో చంద్రబాబు

# ఓ ఆణిముత్యం

- కొడుకును కాపాడుకునే ఆరాటంలో డీఎస్సీ స్కామ్‌ను నిర్వీర్యం
- తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు.. పై నుంచి కింది స్థాయి వరకు కుమ్మక్కు
- మీడియా సమావేశంలో వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి

**తాడేపల్లి**

చంద్రబాబు కుంభకోణాల చరిత్రలో డీఎస్సీ స్కామ్ అనేది ఓ ఆణిముత్యమని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో డీఎస్సీ అంశాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. డీఎస్సీ స్కామ్‌ను దగ్గరుండి నిర్వీర్యం చేస్తున్నారని, కొడుకును కాపాడుకోవాలనే ఆరాటంలో చంద్రబాబు ఉన్నారని వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతూ వ్యవస్థలపై నమ్మకం లేకుండా చేస్తున్నారని అన్నారు. ఇలాంటి స్కామ్‌ల వల్లే కాక్రోచ్‌లు (కాక్రోచ్ జనతా పార్టీ.. జెన్ జీ ఉద్యమాన్ని - మిగతా3లో

# ఫలితాలు కన్పించాలి




- నాకు వాస్తవ నివేదికలు కావాలి
- కరవు ప్రాంతాలకు నీళ్లిస్తేనే నాకు సంతృప్తి
- కలెక్టర్లు, అధికారులు, మంత్రుల మధ్య పోటీ ఉండాలి
- కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి**

శాఖలు, అంశాలపై గంటల తరబడి రివ్యూలు చేయడం కాదు... రిజల్ట్ కావాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను.. అధికారులను నిర్దేశించారు. రాష్ట్ర సచివాలయంలో 8వ జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైంది. గురువారం తొలిరోజు సమావేశంలో జిల్లా కలెక్టర్లకు... అధికారులకు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజా సేవకులుగా ఉందాం... ఈగోలు వద్దు అంటూ కలెక్టర్లకు సూచించారు. గత సమావేశంలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులు ఇక - మిగతా3లో




## ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు

- సర్వం సిద్ధమన్న ప్రధాని మోదీ
- ఈ వారాంతంలో ఢిల్లీ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- సర్వం సిద్ధం అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్
- హాజరుకానున్న రష్యా, చైనా అధ్యక్షులు పుతిన్, జిన్‌పింగ్
- రాజధానిలో 15,000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత
- భారత్‌కు ఇది నాలుగోసారి అధ్యక్ష బాధ్యత

# బంగాళాఖాతంలో అల్పపీడనం



- అనకాపల్లి జిల్లాలో దంచికొట్టిన వాన
- మత్స్యకారులకు హెచ్చరిక
- ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం
- దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాలపై ఈ అల్పపీడన ప్రభావం ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు వెల్లడి

**అమరావతి**

ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోనున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలపై ఈ అల్పపీడన ప్రభావం ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ - మిగతా3లో

## అంతరిక్షం అందరిదీ,.. బాధ్యత కూడా సమష్టిగా ఉండాలి



- పారిస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ స్పేస్ సమ్మిట్‌లో మోదీ వర్చువల్ ప్రసంగం
- అంతర్జాతీయ చట్టాల ఆధారంగా సురక్షిత, శాంతియుత, సుస్థిర అంతరిక్ష వ్యవస్థకు భారత్ మద్దతు
- 'శతాబ్దాలుగా అంతరిక్షం మానవ ఊహాశక్తికి స్ఫూర్తినిచ్చింది
- ఇప్పుడు అంతరిక్ష సాంకేతికత భూమిపై జీవన విధానాన్ని ప్రభావితం చేస్తోంది



## చైనా షిప్‌యార్డ్‌లో అగ్నిప్రమాదం

- కార్గో నౌకలో 20 మంది మృతి
- చైనాలోని కింగ్‌డావో షిప్‌యార్డ్‌లో కార్గో నౌకలో భారీ అగ్నిప్రమాదం
- ఈ దుర్ఘటనలో 20 మంది సిబ్బంది మృతి, ఐదుగురు గల్లంతు
- మరమ్మతుల కోసం ఆగిన 'ఓషన్ మెలోడీ' నౌకలో ఘటన
- సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆదేశం

### ఏపీ రైల్వే కనెక్టివిటీకి కేంద్రం

# గ్రీన్ సిగ్నల్

- అశ్వినీ వైష్ణవ్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు
- దక్షిణాదిలో భారీ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం పచ్చజెండా ఊపింది
- ఈ ప్రాజెక్టు ద్వారా ఏపీ , తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటకలకు మేలు కలుగజేస్తుంది
- రూ.10 వేల 21 కోట్ల అంచనా వ్యయంతో పట్టాలెక్కనుంది



**అమరావతి**

రైళ్ల రద్దీకి ఇక చెక్. సరుకు రవాణాలో సరికొత్త వేగం. 2030 నాటికి దక్షిణాది రైల్వే నెట్‌వర్క్ సరికొత్త హంగులతో దర్శనమివ్వబోతోంది. దక్షిణ భారతదేశ రవాణా రంగానికి సరికొత్త జవసత్వాలు అందిస్తూ, దశాబ్దాల రైళ్ల రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వం మెగా ప్లాన్ సిద్ధం చేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో రూ.10,021 కోట్ల భారీ అంచనా వ్యయంతో 5 మల్టీ-ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా నాలుగు దక్షిణాది రాష్ట్రాల మీదుగా 540 కిలోమీటర్ల మేర సాగే ఈ రైల్వే విస్తరణ, అటు ప్రయాణికులకు ఇటు సరకు రవాణాకు పెను మార్పులు తీసుకురాబోతోంది. తిరుమల శ్రీవారి భక్తులకు కనెక్టివిటీ కష్టాలు తీరనున్నాయి. రేణిగుంట-అరక్కోణం - మిగతా3లో



## 18 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వినియోగం

- కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు
- పిల్లల ఆన్‌లైన్ భద్రతపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- మైనర్లు సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించడంపై రక్షణ చర్యలు కోరుతూ పిటిషన్
- దీనిపై కేంద్రానికి నోటీసులు జారీ చేసిన అత్యున్నత న్యాయస్థానం

### 9 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్

# భూములకు రిజిస్ట్రేషన్

- 28 లక్షల ఎకరాలు 22--ఏ జాబితా నుండి తొలగింపు
- దీర్ఘకాలిక భూసమస్యలకు శాశ్వత పరిష్కారం
- కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి**

రాష్ట్రంలో శతాబ్దాల కాలంగా కొనసాగు తున్న భూసమస్యలకు చరమగీతం పాడుతూ, భూయజమానులకు వారి ఆస్తులపై సంపూర్ణ హక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు స్టాం పుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో నిర్వహిం చిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఫ్రీ హోల్డ్ చేసిన భూముల్లో నిబంధనల ప్రకారం ఉన్న 9 లక్షల ఎకరాలకు రిజిస్ట్రేషన్లకు అవకాశం - మిగతా3లో

## రిజిస్టర్డ్ పార్టీగా టీవీకే ఈసీ అధికారిక గుర్తింపు

- ప్రజలకు విజయ్ కృతజ్ఞతలు
- తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు ఎన్నికల సంఘం గుర్తింపు
- తమిళనాడు, పుదుచ్చేరిలో రిజిస్టర్డ్ రాజకీయ పార్టీగా గుర్తింపు



# బంగాళాఖాతంలో అల్పపీడనం

-మొదటిపేజీ తరువాయి

అధికారులు వెల్లడించారు. ఈ మేరకు తీర ప్రాంత ప్రజలను, మత్స్యకారులను అధికారులు అప్రమత్తం చేశారు.

**ఉత్తరాంధ్రకు వర్ష సూచన**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడుతోంది. దీని ఫలితంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని జిల్లాల్లో రానున్న కొద్ది రోజుల పాటు వాతావరణం చల్లబడనుంది. పలుచోట్ల ఆకాశం మేఘావృతమై ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**గంటకు 60 కి.మీ వేగంతో గాలులు**

తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో, గరిష్టంగా 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బలమైన గాలుల కారణంగా తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సముద్ర తీరానికి వెళ్లొద్దని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**మత్స్యకారులకు 48 గంటల హైఅలర్ట్**

సముద్రం అల్లకల్లోలంగా మారిన నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మత్స్యకారులకు అత్యవసర హెచ్చరికలు జారీ చేసింది. రానున్న 48 గంటల పాటు ఎవరూ చేపల వేటకు సముద్రంలోకి వెళ్లరాదని ఆదేశాలు ఇచ్చింది. సముద్రంలో అలల



ఉద్ధృతి ఎక్కువగా ఉన్నందున చిన్న పడవలు, మరబోట్లు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సమాచార వ్యవస్థల ద్వారా సందేశాలు పంపుతున్నారు. తాజా వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, పోలీసు, మత్స్య శాఖల అధికారులను అప్రమత్తం చేసింది. విపత్తు నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను పర్యవేక్షిస్తోంది.

**అనకాపల్లి జిల్లాలో దంచికొట్టిన వాన**

అల్పపీడన ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో వరుణుడు ప్రతాపం చూపాడు. జిల్లాలోని పాయకరావుపేట, నక్కపల్లి తదితర ప్రాంతాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. గత కొద్ది రోజులుగా వేసవి తాపంతో, ఉక్కపోతతో అల్లాడిపోతున్న స్థానిక ప్రజలను ఈ వర్షం పలకరించింది. వాన కారణంగా పలుచోట్ల ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు.

# 9 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్

-మొదటిపేజీ తరువాయి

ఇస్తున్నట్లు చెప్పారు. అయితే ఫ్రీహోల్డ్ భూముల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు గుర్తించిన 4 లక్షల ఎకరాలపై పూర్తిస్థాయి విచారణ తర్వాత తగు నిర్ణయం తీసుకుంటా మన్నారు. గత ప్రభుత్వం కక్షపూరితంగా 22--ఏ (నిషేధిత) జాబితాలో చేర్చిన 28 లక్షల ఎకరాలను ఇప్పటికే తొలగించామని తెలిపారు. 22--ఏ తొలగింపు ప్రక్రియను సులభతరం చేస్తూ జీవో నెం.444 జారీ చేశామని, దీని ద్వారా వచ్చిన 28,790 ఎకరాల దరఖాస్తుల్లో ఇప్పటికే 1,100 ఎకరాలను జాబితా నుంచి తొలగించామని, మిగిలిన వాటిపై కూడా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఇకపై ఏదైనా ప్రైవేట్ భూమిని 22--ఏ జాబితాలో చేర్చాలంటే సంబంధిత అధికారే ఆ భూమి స్వభావాన్ని నిరూపించాల్సి ఉంటుందని, అందుకు స్పష్టమైన విధివిధానాలతో జీవో నెం.445 తెచ్చామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో పెడితే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వట్టిచెరుకూరు, శెట్టిపల్లి, పుల్లడిగుంట, కంగుంది, అవులపల్లి, గూటుపల్లి సహా కోనసీమ జిల్లాలోని నాలుగు ప్రాంతాల్లో వేలాది మందికి ఆస్తులపై హక్కులు పునరుద్ధరించామని చెప్పారు. కైకలూరు నియోజకవర్గంలోనూ స్థానిక ఎమ్మెల్యే చొరవతో నాలుగు గ్రామాల్లోని రెండు వేల ఎకరాలకు పైగా నిషేధిత జాబితా నుండి



తొలగించినట్లు చెప్పారు. శాశ్వత పరిష్కారానికై 'మీ భూమి -- బ్లాక్‌చైన్ టెక్నాలజీ' ప్రాజెక్ట్ ను అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ ను విజయవంతం చేసేందుకు కలెక్టర్లు నిరంతరం ప్రాజెక్టు అమలు తీరును పర్యవేక్షించాలన్నారు. గత ప్రభుత్వంలో మాదరి తప్పులకు ఆస్కారం లేకుండా రీ సర్వే 2.0ను సమర్ధవంతంగా చేస్తున్నామని, సర్వే శాఖ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరగడం సంతోషకరమని, అయితే వందశాతం తప్పుల్లేకుండా రీ సర్వే చేయాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు.

# కుంభకోణాల చరిత్రలో చంద్రబాబు ఓ ఆణిముత్యం

-మొదటిపేజీ తరువాయి

ఉద్దేశించి) పుట్టుకొస్తున్నాయని పేర్కొన్నారు. డీఎస్సీ కుంభకోణంలో పై నుంచి కింది స్థాయి వరకు కుమ్మక్కయ్యారని, తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు ఇచ్చేశారని వైయస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఖమ్మం (తెలంగాణ)లో జరగని ఈవెంట్ల పేరుతో ఉద్యోగాలు ఇచ్చిన కేసును ఆధారాలతో సహా చూపించారని పేర్కొన్నారు. ఆ జూడో అసోషియేషన్ అధ్యక్షుడు చంద్రబాబు దగ్గరి బంధువు, టీడీపీ ఎంపీ భరత్ అని తెలిపారు. సాఫ్ట్‌బాల్ విషయంలోనూ ఇదే జరిగిందని, దాని అధ్యక్షుడు ఎమ్మెల్యే కూన రవి అని గుర్తు చేశారు. ఈ వ్యవహారాలకు సంబంధించిన ఆధారాల ఆధారంగా దొంగ సర్టిఫికెట్లను గుర్తించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంటూ.. కుంభకోణం జరిగిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏంటని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. డీఎస్సీ స్కామ్‌లో వాస్తవాలు బయటపడుతున్నా.. దాన్ని కప్పిపుచ్చేందుకు కూటమి ప్రభుత్వం పడరాని పాట్లు పడుతోందని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పోర్ట్స్ కోటాలో అర్హతలు లేని వారికి ఉద్యోగాలు ఇచ్చారని, ఏడుసార్లు వెరిఫికేషన్ చేసిన తర్వాతే నియామకాలు చేపట్టామని అధికారుల ద్వారా చెప్పిస్తూ ఇప్పుడు



కవర్‌అప్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఏ పరీక్ష రాయకుండానే విశాఖపట్నంకు చెందిన యోగేశ్వరరావుకు స్పోర్ట్స్ కోటాలో ఎస్‌జీటీ ఉద్యోగం ఇచ్చారని ఆరోపించారు. ఆయనతో పాటు ఆయన సోదరికి కూడా ఉద్యోగం ఇచ్చారని, కుటుంబం మొత్తానికీ 'ఫ్యామిలీ ప్యాకేజీ'లా పోస్టులు కట్టబెట్టారని విమర్శించారు. ఈ వ్యవహారంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) కీలకంగా వ్యవహరించిందన్నారు. యోగేశ్వరరావు, మోహినీదేవి పేర్లు తాము నిర్వహించిన ఈవెంట్‌లో లేవని తెలంగాణ ఖోఖో అసోసియేషన్ స్పష్టం చేసిందని వైయస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అయినప్పటికీ వారు పోటీల్లో పాల్గొన్నట్లు చూపించి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. ప్రగడ కల్యాణి విషయంలోనూ ఇదే తరహా వ్యవహారం జరిగిందన్నారు. ఆమె కబడ్డీ పోటీలో పాల్గొన్నట్లు పేర్కొన్నప్పటికీ.. 2003లో నాగార్జున యూనివర్సిటీలో సౌత్ జోన్ కబడ్డీ పోటీలు జరిగాయని, కాబట్టి ఆమె సమర్పించింది నకిలీ సర్టిఫికెట్‌గా తేలిందని ఆయన చెప్పారు. ఈడిగ ప్రభాకర్ వ్యవహారాన్ని కూడా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తావించారు. ఆయన టెట్‌కు క్వాలిఫై కాలేదని, కనీస విద్యార్హత కూడా లేదని డీఈవో స్వయంగా వెల్లడించారని తెలిపారు. అయినా ఉద్యోగం ఎలా వచ్చిందని ప్రశ్నించారు.

# రెబల్స్ డేంజర్ బెల్స్

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల వేడి క్రమంగా పెరుగుతోంది. ఈ ఎన్నికలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలకంగా చూస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయం తర్వాత గ్రామీణ, పట్టణ స్థాయిలో తమ పార్టీకి ఎంతమేర బలం ఉందో నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను ఒక అవకాశంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంతో పోలిస్తే కేడర్‌లో ఉత్సాహం పెరిగిందని, ప్రజల్లో కూడా తమకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని వైసీపీ నాయకత్వం అంచనా వేస్తున్నట్లు సమాచారం.పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో ఇప్పటికే ఎన్నికల సన్నద్ధతపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా స్థానిక ఎన్నికల్లో ఎక్కడా పోటీ లేకుండా ఏకగ్రీవంగా స్థానాలు వదిలేయకూడదనే సంకేతాలను పార్టీ శ్రేణులకు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రతి ప్రాంతంలో అభ్యర్థులను సిద్ధం చేసి, క్షేత్రస్థాయిలో పార్టీ ఉనికిని బలంగా చూపించాలని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని వైసీపీ భావిస్తోంది.మరోవైపు అధికార కూటమిలోని తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీ , భారతీయ జనతా పార్టీ మధ్య స్థానిక సంస్థల సీట్ల పంపకం అంత సులభంగా ఉండకపోవచ్చని వైసీపీ అంచనా వేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా స్థానిక స్థాయిలో కూడా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకే నిర్ణయంతో పనిచేస్తారా అనే సందేహాలు ఉన్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. స్థానిక రాజకీయాల్లో వ్యక్తిగత బలం, వర్గ సమీకరణాలు ఎక్కువగా ప్రభావం చూపుతాయి. దీంతో టికెట్ దక్కని ఆశావహులు స్వతంత్రంగా లేదా రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగే అవకాశముందని వైసీపీ లెక్కలు వేస్తోంది.అయితే ఈ అంచనాలన్నింటికంటే ముఖ్యంగా జగన్ ప్రచారం కీలకమవుతుందని పార్టీ నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవులు, మేయర్ స్థానాలు, జెడ్పీ పీఠాలు వంటి పదవులు స్థానిక రాజకీయాల్లో గణనీయమైన ప్రభావం చూపుతాయి. జిల్లా కేంద్రాలు, ప్రధాన నగరాల్లో వచ్చే ఫలితాలు భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే జగన్ కనీసం కీలక జిల్లాలు, ముఖ్యమైన ప్రాంతాల్లో సభలు నిర్వహిస్తే పార్టీకి ఊపు వస్తుందని నాయకులు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో జగన్ ప్రచారానికి దూరంగా ఉన్నారు. అయితే అప్పటికి వైసీపీ అధికారంలో ఉండటం, ప్రభుత్వ యంత్రాంగం మరియు రాజకీయ పరిస్థితులు తమకు అనుకూలంగా ఉండటం వంటి అంశాలు పార్టీకి కలిసివచ్చాయి. ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉండటంతో నాయకత్వం మరింత చురుగ్గా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.కూటమి ప్రభుత్వంపై జగన్ చేసే విమర్శలు, స్థానిక సమస్యలపై ఆయన ప్రసంగాలు ప్రజల్లోకి తీసుకెళ్లగలిగితే పార్టీకి అదనపు ప్రయోజనం కలుగుతుందని వైసీపీ నేతలు ఆశిస్తున్నారు. అయితే ఆయన రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేస్తారా, లేక ఎంపిక చేసిన ప్రాంతాలకే పరిమితమవుతారా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. స్థానిక ఎన్నికల షెడ్యూల్, రాజకీయ పరిస్థితులను బట్టి జగన్ ప్రచారంపై తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

## ఫలితాలు కన్పించాలి




-మొదటిపేజీ తరువాయి

నుంచి తప్పనిసరి కావాలన్నారు. ఓనర్షిప్ తీసుకోగలిగితేనే... లీడర్షిప్ ఇవ్వగలరంటూ అంటూ మంత్రులకు, అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."27 నెలల్లో అనేక వ్యవస్థాగత మార్పులు చేశాం. ఆ ఫలితాలు కనిపిస్తున్నాయి. 28 కొత్త పాలసీలతో అవకాశాలను అన్ లాక్ చేశాం. రియాక్టివ్ గవర్నెరీ ?స నుంచి ప్రో యాక్టీవ్ గవర్నెరీ ?సకు వెళ్లాలి. ఫైల్ పెండింగ్ అంటే అభివద్ధి పెండింగే. ఫిర్యాదు పెండింగ్ అంటే ప్రజలకు న్యాయం పెండింగ్. విజన్ ఉన్నా.. దాన్ని అమలు చేయకుంటే... అవి నెరవేరని ఆశలుగానే మిగిలిపోతాయి. ఇప్పుడు కాలం మారింది... పనిచేస్తేనే సరిపోదు.. ఫేక్ ప్రచారాలకు కౌంటర్ కూడా ఇవ్వాలి. ఫేక్ ప్రచారం చేస్తుంటే లీడ్ తీసుకుని రియాక్ట్ అవ్వాలి. ప్రభుత్వాన్ని మభ్యపెట్టే నివేదికలు వద్దు...వాస్తవాలు చెప్పాలి. రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెరీ ?స మొత్తంగా 12 గంటలు జరుగుతుంది... ఇది చాలా కీలకం. సమస్యను దాచిపెడితే పెద్దది అవుతుంది... ఓపెన్ గా చర్చిస్తే పరిష్కారం లభిస్తుంది. సాధారణ పరిపాలన కాదు... ప్రజలు మెచ్చే సుపరిపాలన కావాలి. శాఖలు పోటీ పడాలి. జిల్లాలు పోటీ పడాలి. సెక్రటరీలు పోటీ పడాలి, కలెక్టర్లు పోటీ పడాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ షేర్ చేసుకుందాం...బెస్ట్ పాలసీలు అమలు చేద్దాం. వన్ స్టేట్--వన్ విజన్--వన్ టీమ్--వన్ మిషన్... అదే స్వర్ణాంధ్ర."అని ముఖ్యమంత్రి అన్నారు.

"మనకు ఉన్న అవకాశాలను అరీ లాక్ చేయగలిగాం. ప్రతి శాఖలోనూ సంస్కరణలు తీసుకువచ్చాం. ప్రతి జిల్లాలోనూ 25 టాప్ ప్రాజెక్టులను గుర్తించాలి... నియోజకవర్గానికి 10--15 ప్రాజెక్టులను ప్రాధాన్యతగా గుర్తించి అభివద్ధి చేయాలి. జిల్లాల్లో గ్రోత్ ఇంజన్లను గుర్తించి దానికి అనుగుణంగా సంపద, ఆదాయాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలి. కోనసీమ కొబ్బరికి, వరికి ఫేమస్ కానీ ఇప్పుడు ఆదాయంలో వెనుకపడింది. నూతన ఆదాయ మార్గాల్ని అన్వేషించాలి. కొత్త అవకాశాలను అందిపుచ్చుకుని ఏలూరు జిల్లా ఇప్పుడు అత్యుత్తమ జిల్లాగా మారింది. అందుకే అవకాశాలను అన్ లాక్ చేయాలని పదేపదే చెబుతున్నాను. ప్రతిస్పందించే పాలన ద్వారా సుపరిపాలన అందించాలి. క్షేత్రస్థాయిలో ప్రజలను కలవాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారంపై సత్వరం స్పందించాలి. జిల్లా కలెక్టర్లుగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి... మంచి జ్ఞాపకాలను మిగుల్చుకోవాలి. మా హయాంలో పలానా జిల్లాలో ఈ పని చేశామని ప్రతి కలెక్టర్ గర్వంగా చెప్పుకునేలా పనిచేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో ఇజ్రాయెల్ నుంచి డ్రిప్ టెక్నాలజీని తీసుకువచ్చి రాష్ట్రంలో అమలు చేశాం. గతంలో రూ.16 మీటరు డ్రిప్ పైప్ ఖరీదు. ఇప్పుడు 30 ఏళ్ల ద్రవ్యోల్బణం తర్వాత రూ.1.60 పైసలకే దొరుకుతోంది. రాయలసీమ జిల్లాల్లో డ్రిప్ ద్వారా చేసిన సాగు, సష్టించిన సంపదే దీనికి ఉదాహరణ. పట్టిసీమ ప్రాజెక్టును కొందరు వ్యతిరేకించారు. కానీ ఆదే ప్రాజెక్టు నుంచి ఇప్పటి వరకూ 500 టీఎంసీల నీటిని తరలించగలిగాం. ప్రకాశం బ్యారేజీని 200 సార్లు ఇప్పటి వరకూ నింపగలిగాం. డెల్టా ప్రాంతానికి నీరు ఇచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు సష్టించిన నిశ్శబ్ద నీటి ప్రయాణాన్ని రాష్ట్ర ప్రజలు, దేశం కూడా గుర్తించింది. రైతుల గురించి సీఎం పడుతున్న నిరంతర తపనను ఎకనమిక్ టైమ్స్ పత్రిక వాటర్ మాన్ గా ఆయన్ను కీర్తిస్తూ కథనం రాసింది. ఇది సీఎం సాధించిన విజయం.. ముఖ్యమంత్రి విజయంలో ఏపీ అభివద్ధి ఉంది." అని మంత్రి అన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీ రైల్వే కనెక్టివిటీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

మార్గంలో రైళ్లు ఇకపై జెట్ స్పీడ్‌తో పరుగులు పెట్టనున్నాయి. కేంద్ర కేబినెట్ ఆమోదించిన



మెగా రైల్వే ప్రాజెక్టులలో భాగంగా రూ.1,157 కోట్లతో ఏపీ పరిధిలో చేపట్టబోయే 3, 4వ లైన్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

**తెలుగు రాష్ట్రాల రవాణా రంగానికి జీవనాడి**

దక్షిణ భారతదేశంలో దశాబ్దాలుగా ప్రయాణికులను వేధిస్తున్న రైళ్ల రద్దీ సమస్యకు చెక్ పెట్టేందుకు, సరుకు రవాణాను పరుగులు పెట్టించేందుకు కేంద్ర కేబినెట్ భారీ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటకలను కలుపుతూ 10,021 కోట్ల అంచనా వ్యయంతో 5 నూతన ప్రాజెక్టులు పట్టాలెక్కనున్నాయి. పీఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ కింద చేపడుతున్న ఈ భారీ కసరత్తు ద్వారా మొత్తం 17 జిల్లాల్లో 540 కిలోమీటర్ల మేర నూతన రైల్వే లైన్ల విస్తరణ జరగనుంది.

అరక్కోణం - రేణిగుంట మధ్య 77 కిలోమీటర్ల మూడు, నాలుగు లైన్ల నిర్మాణం ఈ ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయి. ఇవి పూర్తైతే ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీకి పూర్తిగా తెరపడనుంది. తిరుమల వేంకటేశ్వర స్వామి , తిరుచానూరు పద్మావతి అమ్మవారు, అలాగే తిరుత్తణి సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయానికి వెళ్లే లక్షలాది మంది భక్తులకు ఈ అదనపు లైన్లు వేగవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయి. 2029 -30 నాటికి పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాల రవాణా రంగానికి జీవనాడిలా మారబోతున్నాయని రైల్వే వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**వైష్ణవ్‌కు కృతజ్ఞతలు చెప్పిన చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అనుసంధానాన్ని బలోపేతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం కీలక సహకారం అందించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల పరిధిలో, రేణిగుంట-అరక్కోణం మార్గంలో 46 కిలోమీటర్ల మేర మూడో-నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఆయన ప్రకటించారు. సుమారు రూ.1,157 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు వల్ల ఆ మార్గంలో రద్దీ గణనీయంగా తగ్గడమే కాకుండా, రైళ్ల రాకపోకలలో సమయపాలన మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. తిరుపతికి రైలు అనుసంధానం మెరుగుపడటం వల్ల శ్రీవారి ఆలయాన్ని సందర్శించే భక్తులకు, ఇతర ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు. అలాగే ఈ ప్రాజెక్టు సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి ఈ కీలక నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# ద్విచక్ర వాహన మెకానిక్ షెడ్డులో భారీ అగ్నిప్రమాదం

**-18 బైక్‌లు,పక్క దుకాణాలు దగ్ధం**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 10**

పులివెందుల పట్టణంలో అర్ధరాత్రి ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.అంబకపల్లి రోడ్డులోని ఓ ద్విచక్ర వాహన మెకానిక్ షెడ్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. బుధవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో మెకానిక్ షెడ్డులో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించాయి.ఈ ఘటనలో రిపేర్ల కోసం వచ్చిన సుమారు 18 సెకండ్ హ్యాండ్ బైక్‌లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి.మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పక్కనే ఉన్న హార్డ్‌వేర్ దుకాణానికి వ్యాపించి అందులోని సామగ్రి మొత్తం పూర్తిగా దగ్ధమైంది.అలాగే దాని ప్రక్కనే ఉన్న గ్లాస్ దుకాణానికి కూడా మంటలు అంటుకోవడంతో అందులోని వస్తువులు పాక్షికంగా దెబ్బ తిన్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు పులివెందుల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి.సునీల్ కుమార్ మరియు వారి సిబ్బంది



**-వేంపల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బి.శివరామిరెడ్డి మరియు వారి సిబ్బంది**



యు.సి.ఐ.ఎల్ సంస్థకు చెందిన ఫైర్ ఇంజన్ వాహనం ?ఈ మూడు విభాగాల సిబ్బంది సకాలంలో స్పందించి తీవ్రంగా శ్రమించి మంటలను పూర్తిగా అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది.ఈ ప్రమాదానికి గల కారణాలు జరిగిన మొత్తం ఆస్తి నష్టంపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇదే వార్తను కదిలించే వార్తలో మరింత షార్ట్‌గా, పదునైన హెడ్‌లైన్‌తో ఇలా ఇవ్వొచ్చు:

**-మద్యం షాపుల ఇష్టారాజ్యం!**

**-తెల్లవారుజామున 5 గంటలకే విక్రయాలు**

**-ఎక్సైజ్ అధికారుల తీరుపై కాంగ్రెస్ నేత ధ్రువకుమార్‌రెడ్డి ఆగ్రహం**

**వేంపల్లె సెప్టెంబరు 10 (కదిలించే వార్త):**

వేంపల్లె పట్టణంలోని మద్యం దుకాణాలు నిబంధనలకు విరుద్ధంగా తెల్లవారుజామునే తెరిచి విక్రయాలు సాగిస్తున్నాయని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ఆరోపించారు. ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లోపంతోనే దుకాణాల నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు.నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి మద్యం విక్రయాలు జరగాల్సి ఉండగా, వేంపల్లిలో కొన్ని దుకాణాలు ఉదయం 5 గంటలకే తెరుస్తున్నాయని తెలిపారు. అర్ధరాత్రి వరకు కూడా విక్రయాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. దీంతో మద్యం సేవించి రోడ్లపై ఇబ్బందులు కలిగించడంతో పాటు కుటుంబ కలహాలు పెరుగుతున్నాయని అన్నారు.మద్యం దుకాణాలు నిర్ణీత సమయాల్లోనే నిర్వహించేలా ఎక్సైజ్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడంతో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ధ్రువకుమార్‌రెడ్డి హెచ్చరించారు.



# ప్రపంచ ఆత్మహత్యల నివారణ అవగాహన కార్యక్రమం

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 10**

పులివెందుల ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో గురువారం ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 10న నిర్వహిస్తారు. దీని ముఖ్య ఉద్దేశ్యం ఆత్మహత్యల నివారణపై అవగాహన పెంచడం, మానసిక ఆరోగ్యం గురించి బహిరంగంగా మాట్లాడేలా ప్రోత్సహించడం, కష్టాల్లో ఉన్నవారికి సహాయం అందించడం.ఒక చిన్న మాట... ఒక శ్రద్ధగా వినే మనసు... ఒక జీవితాన్ని కాపాడవచ్చు.బాధలో ఉన్నవారిని ఒంటరిగా వదిలేయకండి.వారి మాటలను తీర్పు లేకుండా వినండి. నీకు ఎలా అనిపిస్తోంది?అని అడిగి మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.అవసరమైతే కుటుంబ సభ్యులు, నమ్మకమైన వ్యక్తులు లేదా మానసిక ఆరోగ్య నిపుణుల సహాయం తీసుకోండి.సహాయం అడగడం బలహీనత కాదు అది ధైర్యం.జీవితం ఎంత కష్టంగా అనిపించినా, ఆశకు ఎప్పుడూ ఒక అవకాశం ఉంటుంది. మాట్లాడండి, వినండి, తోడుగా ఉండండికొన్నిసార్లు మన చుట్టూ ఉన్న వ్యక్తి బయటకు నవ్వుతూ కనిపించినా, లోపల ఎన్నో బాధలను మోస్తూ ఉండవచ్చు. వారి బాధను చిన్నచూపు చూడకుండా, ఓపికగా విని, వారికి మనం ఉన్నామని తెలియజేయడంఎంతోముఖ్యం."నువ్వు ఒంటరిగా లేవు... నేను నీతో ఉన్నాను' 'అనే ఒక్క మాట కూడా ఎంతో విలువైనది. ఆత్మహత్యల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత.మన మాటల్లో ప్రేమ ఉండాలి.మన వినడంలో ఓపిక ఉండాలి.మన ప్రవర్తనలో సహాయం చేసే మనసు ఉండాలి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్



ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యు శ్రీనిత, శ్రీనివాసులు రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓజోన్ డే,ఎల్ నినో పై క్విజ్ పోటీలకు అనూహ్య స్పందన

**పులివెందుల, కదిలించే వార్త సెప్టెంబర్ 10:**

ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 16న నిర్వహించనున్న కార్యక్రమాలలో భాగంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి మరియు ఎన్‌ఎస్‌ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచంపై ఎల్ నినో ప్రభావం, వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు జీవకోటిపై చూపుతున్న ప్రభావం అనే అంశాలపై మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న క్విజ్ పోటీలకు విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. జేఎన్‌టీయూ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఉద్యానవన కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు ప్రముఖ విద్యావేత్త కృష్ణారెడ్డి క్విజ్ మాస్టర్‌గా వ్యవహరిస్తున్నారు. గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనిత, అధ్యాపకులు ఓబుల్‌రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు ఆరు బృందాలుగా ఏర్పడి ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఓజోన్ పొర భూమిపై జీవరాశులను



రక్షించే సహజ కవచమని తెలిపారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం, అసాధారణ వర్షాలు, వరదలు, కరువు పరిస్థితులు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించడమే ఈ క్విజ్ పోటీల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అలాగే ప్రకృతి, పర్యావరణం, వాతావరణ మార్పులు మరియు విపత్తుల నిర్వహణపై అవగాహన కలిగిన యువత సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తారని తెలిపారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని,



భవిష్యత్తు తరాలకు సురక్షితమైన భూమిని అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రథమ, ద్వితీయ విజేత గ్రూప్ లను ప్రకటించారు. గెలుపొందిన విజేతలకు 16 వ తేదీ ఓజోన్ దే రోజున బహుమతులు ప్రదానం చేయనున్నారు .కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శివరాం రెడ్డి, వినోద,ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి భారీగా వెళ్లిన పులివెందుల ఉద్యోగులు

**-విద్యాసాగర్, డి.వి.రమణలను ఘనంగా సత్కరించిన మహిళా ఉద్యోగులులి**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 10**

పులివెందుల:వైఎస్సార్ కడప జిల్లా ఏపీ ఎన్జీవోస్ సంఘ అధ్యక్షుడు బలపనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభకు పులివెందుల నుంచి ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి. రమణలను ఎన్జీవోస్ తాలూకా సహాధ్యక్షుడు సుకుమార్ మరియు పులివెందుల ఉద్యోగ ప్రతినిధి నరేష్, ఆధ్వర్యంలో ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు భారీ సంఖ్యలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు రాష్ట్ర నేతలకు శాలువాలు కప్పి, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుకుమార్ మరియు నరేష్ మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఏపీజేఏసీ, ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర నాయకత్వానికి, ఈ



కార్యక్రమాన్ని విజయవంతంగా ఏర్పాటు చేసిన జిల్లా అధ్యక్షుడు బలపనూరు శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర నేతలను కలవడానికి అనుమతి కోరినప్పుడు, "సంఘం ఏ ఒక్కరి సొత్తు కాదు.. మనందరి నాయకులను ఎవరైనా ఎప్పుడైనా కలవవచ్చు" ఎన్జీవోస్ సంఘం ప్రతి ఉద్యోగికి సమస్యలు పరిష్కారం చూపడాని ఎప్పుడు అందుబాటులో ఉంటుంది అని జిల్లా అధ్యక్షుడు విశాల హృదయంతో ప్రోత్సహించడం ఉద్యోగుల్లో ఎంతో ఉత్సాహాన్ని



నింపిందన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే పులివెందుల నుంచి మహిళా ఉద్యోగులతో సహా పెద్ద సంఖ్యలో తరలివచ్చామని తెలిపారు. భవిష్యత్తులోనూ పులివెందుల ఉద్యోగుల సమస్యలను జిల్లా నాయకత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పులివెందుల నుండి అన్ని శాఖల ఉద్యోగుల, మహిళా ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై బురదజల్లడం సరికాదు

**-డీఎస్సీపై వైఎస్ జగన్ అవాస్తవాలు మానుకోవాలి**

**-ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**పులివెందుల రూరల్ కదిలించే వార్త సెప్టెంబర్ 10**

కూటమి ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా,నిజాయితీగా నిర్వహించిన ఉపాధ్యాయ నియామకాలపై (డీఎస్సీ) వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అసత్య ఆరోపణలను వెంటనే మానుకోవాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ వైఖరిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా 16 వేల మందికి పైగా అభ్యర్థులకు పూర్తి మెరిట్, రిజర్వేషన్ నిబంధనల ప్రకారమే నియామకాలు జరిగాయని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.ఎక్కడా ఒక్క రూపాయి అవినీతి జరగలేదని,అర్హులైన అభ్యర్థులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని వైఎస్సార్‌సీపీ నేతలు దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు.ఒకే కుటుంబంలో అన్నదమ్ములు, భార్యాభర్తలు లేదా అన్నాచెల్లెళ్లు ప్రతిభతో ఉద్యోగం సాధిస్తే



అన్యాయం జరిగిందంటూ మాట్లాడటం అవివేకమని మండిపడ్డారు. స్పోర్ట్స్ కోటా మరియు ఈడబ్ల్యూఎస్ కేటగిరీలపై సరైన అవగాహన లేకుండా వైఎస్సార్‌సీపీ నేతలు పూటకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు.నిబంధనల ప్రకారం టెట్ అర్హత,క్రీడా ప్రమాణాలు ఉన్నవారికే స్పోర్ట్స్ కోటా కింద నియామకాలు జరిగాయని స్పష్టం చేశారు.అవసరమైతే స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన 372 మంది అభ్యర్థులను వారి పతకాలు,సర్టిఫికెట్లతో తాడేపల్లి ప్యాలెస్ వద్దకు ర్యాలీగా తీసుకొచ్చి జగన్ సమక్షంలో పరేడ్ చేయించడానికి కూడా సిద్ధమని సవాల్ విసిరారు. గతంలో 2006లో దివంగత వైఎస్సార్ హయాంలో కడప డీఎస్సీలో జరిగిన భారీ అక్రమాల కారణంగా ఆ పరీక్షను ఎందుకు రద్దు చేయాల్సి వచ్చిందో జగన్ తన కుటుంబ సభ్యులను లేదా సీనియర్ నేతలను అడిగి తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు.నిరుద్యోగ యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం మానుకుని,ఏవైనా నిర్దిష్టమైన ఫిర్యాదులు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని,అంతే తప్ప ప్రభు త్వంపై,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై బురదజల్లడం సరికాదని ఆయన హెచ్చరించారు.

# శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

**-ప్రత్యేక అలంకరణలో సాయినాధుడు**

**పులివెందుల అర్బన్ సెప్టెంబర్ 10**



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆల యంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శ్రావణమాస సందర్భంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

# కమల్ అమృత్ వాణి-254

సమయస్య మహత్త్వం హి జానీయాత్ కార్యసాధకః ।
గతకాలం న లభతే కదాచిత్ పునరాగతమ్ ॥



తాత్పర్యం. కాలం మనిషికి లభించిన అమూల్యమైన సంపద. ధనం కోల్పోతే తిరిగి సంపాదించవచ్చు,కానీ గడిచిపోయిన క్షణాన్ని తిరిగి పొందలేం.అందుకే ప్రతి నిమిషాన్నీ సద్వినియోగం చేసుకోవాలి.వాయిదా వేసే అలవాటు అవకాశాలను దూరం చేస్తుంది.సరైన సమయంలో వేసిన ఒక అడుగు జీవితంలో ఎన్నో మైలురాళ్లకు దారి చూపుతుంది.కాలాన్ని గౌరవించినవాడే తన భవిష్యత్తును నిర్మించుకోగలడు.

**-కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'**

# ఆత్మహత్యలకు దూరంగా ఉండాలి

**-ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి: ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ**



**వేంపల్లె సెప్టెంబరు 10 (కదిలించే వార్త):**

వేంపల్లె వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలకు తొందరపాటు నిర్ణయాలు తీసుకుని యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడం బాధాకరమన్నారు. విద్యార్థులు దృఢ సంకల్పంతో జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని, ఆత్మహత్యలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు కుమార్‌రాజా, జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ షాజియా బేగం, నాగేంద్ర, మై భారత్ సమన్వయకర్త రాజారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయోలా పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా ప్రాజెక్ట్స్ ఎగ్జిబిషన్

**-భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి**

**-విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాల ఫార్మర్ డీన్ ఆఫ్ సైన్స్ టి.కుమార్**





**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 10:**

?మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని స్థానిక లయోలా పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులతో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాల ఫార్మర్ డీన్ ఆఫ్ సైన్స్ టి.కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తమ మేధస్సును పెంపొందించుకోవాలని, ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని (ప్రాక్టికల్ నాలెడ్జ్) పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.విద్యార్థుల్లో క్రియేటివిటీ,క్రిటికల్ థింకింగ్, కొలాబరేషన్ మరియు కమ్యూనికేషన్ (4Cs) నైపుణ్యాలు ఉండాలని దిశానిర్దేశం చేశారు.ఈ ప్రదర్శనలో విద్యార్థులు వివిధ రంగాలకు చెందిన సుమారు 90 ప్రాజెక్టులను ప్రదర్శించారు.ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించిన ముఖ్య అతిథి వివిధ విభాగాల నుంచి ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి, వాటిని తయారు చేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు

# విద్యార్థుల భోజనంపై దుష్ప్రచారం..

**-వాస్తవాలు బయటపెట్టిన మారెడ్డి లతా రెడ్డిలి**





**లింగాల కదిలించే వార్త సెప్టెంబర్ 10**

లింగాల మండలం పార్నపల్లి పాఠశాలలో భోజనం సరిపోలేదంటూ జరుగుతున్న ప్రచారంపై పులివెందుల జెడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించారు. కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆలోచనతో పైలట్ ప్రాజెక్ట్‌గా 'స్మార్ట్ కిచెన్' కార్యక్రమం ప్రారంభమైంది. పులివెందుల నియోజకవర్గంతో పాటు జిల్లాలో మొదలైన ఈ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులకు అత్యంత నాణ్యమైన, రుచికరమైన భోజనం అందుతోందని, భవిష్యత్తులో దీనిని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. అయితే, పాత వంట నిర్వాహకులు ఉపాధి కోల్పోతామనే భయంతో పిల్లలకు కావాలని అదనంగా వడ్డించి, ఆహార కొరత సృష్టించి స్మార్ట్ కిచెన్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అధికారులు గుర్తించారు. ఇలాంటి కుట్రలకు పాల్పడవద్దని హెచ్చరిస్తూ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ విధానం కొత్తగా ప్రారంభమైనందున ఉపాధ్యాయులు కూడా నిరంతరం పరిశీలించాలని, పంపిణీ సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. చిన్న అంశాన్ని అనవసరంగా రాజకీయంగా మార్చి కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ప్రతిష్టను దెబ్బతీసేలా దుష్ప్రచారం చేయడం సరికాదని ఆమె స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా 5--10% అదనపు భోజనం అందించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే పాఠశాల అభివృద్ధిపై స్పందిస్తూ---"పాఠశాలలో 20 ఫ్యాన్లు, లైట్లు, డస్ట్‌బిన్ల ఏర్పాటుతో పాటు మరుగుదొడ్ల మరమ్మతులు, క్లీనింగ్ పనులను 10-15 రోజుల్లో పూర్తి చేస్తాం. అలాగే తాగునీటి కోసం అడిగిన =ా ప్లాంట్‌ను 1-2 నెలల్లో అందుబాటులోకి తెస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా భద్రత, సైబర్ నేరాలు, స్నాచింగ్‌లపై అవగాహన

- మహిళల ల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి

-సి.ఐ. పురుషోత్తం రాజు



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 10

పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో బ్రహ్మణపల్లెలో మహిళా భద్రత, సైబర్ నేరాలు, స్నాచింగ్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐసెప్టెంబర ఆదేశాల మేరకు పులివెందుల అర్బన్ సి.ఐ. పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో బ్రహ్మణపల్లెలో ప్రజలకు మహిళా భద్రత, సైబర్ నేరాలు మరియు స్నాచింగ్‌ల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, బాలికల భద్రత కోసం శక్తి యాప్ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా పోలీసులను సంప్రదించే విధానం గురించి వివరించారు. మహిళలు తమ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లను నమ్మవద్దని,ఓ టి పి , బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. చైన్ స్నాచింగ్, మొబైల్ స్నాచింగ్ వంటి నేరాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు చేపడుతున్న చర్యలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సి.ఐ. పురుషోత్తం రాజు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'వెన్నుపోటు పార్టీ - వెన్నుపోటు పాలన' బుక్‌లెట్ విడుదల

-రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం నిలువునా మోసం



పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 10:

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం నిలువునా మోసం చేసిందని వైఎస్సార్సీపీ మున్సిపల్ ఇంచార్జ్ వై.ఎస్. మనోహర్ రెడ్డి విమర్శించారు. గురువారం పులివెందుల పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో 'వెన్నుపోటు పార్టీ – వెన్నుపోటు పాలన' పేరిట రూపొందించిన బుక్‌లెట్‌ను ఆయన ముఖ్య నేతలతో కలిసి ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో నెగ్గేందుకు చంద్రబాబు ప్రజలకు ఆచరణ సాధ్యం కాని ఎన్నో హామీలు ఇచ్చారని మండిపడ్డారు. 'సూపర్-6' పథకంలో భాగంగా ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1,500 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మొహం చాటేశారని ఆరోపించారు. యువతకు నిరుద్యోగ భృతి చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని,ఎస్సీలకు 50 ఏళ్లకే పెన్షన్ మంజూరు చేస్తామన్న వాగ్దానాన్ని విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను నిలిపివేసి,ఇచ్చిన కొత్త హామీలను అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు.?ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ విభాగ ఉపాధ్యక్షుడు వల్లెపు వరప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, స్థానిక కౌన్సిలర్లు, వైఎస్సార్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత ఆలోచనలు ఉన్నతంగా ఉండాలి

-విద్యార్థి దశ నుండి చట్టంపై అవగాహన కల్పించుకోవాలి

-పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తం రాజు



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 10

విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఉన్నతమైన ఆలోచనలు కలిగి చట్టంపై అవగాహన కల్పించుకోవాలని పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తం రాజు పేర్కొన్నారు. గురువారం పులివెందులలోని నారాయణ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు వివిధ అంశాలపై అర్బన్ సీఐ పురుషోత్తం రాజు మరియు ఎస్సై మధుసూదన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆలోచనలను అందిపుచ్చుకొని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ప్రణాళికలతో భవిష్యత్తు అంచనాలను అందుకోవాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండి అసాంఘిక కార్యక్రమాల ఆలోచనలను రానివద్దని, 18 సంవత్సరాలు పూర్తి అయ్యేంతవరకు వాహనాల డ్రైవింగ్ చేయరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ స్టేషన్ సిబ్బంది మరియు నారాయణ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి

-బ్రహ్మంగారిమఠం ఎస్ఐ హెచ్చరిక

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 10



వినాయక చవితి వేడుకలను ప్రజలందరూ ప్రశాంతంగా, సురక్షితమైన వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బ్రహ్మంగారిమఠం పోలీస్ స్టేషన్ ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. పండుగ నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా నిర్వాహకులు, ప్రజలు పాటించాల్సిన భద్రతా మార్గదర్శకాలను ఆయన విడుదల చేశారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముందస్తు అనుమతులు పొంది, సమాచారాన్ని నమోదు చేయించుకోవాలని స్పష్టం చేశారు. రోడ్లపై ట్రాఫిక్‌కు, ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా మండపాలను నిర్మించాలని ఆదేశించారు. మండపాల వద్ద ప్రమాదకర రీతిలో విద్యుత్ కనెక్షన్లు వాడకూడదని, విద్యుత్ వైర్లు, జనరేటర్ల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లౌడ్‌స్పీకర్లు, డీజేలను అధిక శబ్దంతో ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. బాణసంచా కాల్చే విషయంలోనూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, ప్రమాదకర ప్రదేశాల్లో కాల్చరాదని పేర్కొన్నారు. మండపాలు, ఊరేగింపుల వద్ద పిల్లల భద్రతపై నిర్వాహకులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పరిసరాల్లో ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. విగ్రహ నిమజ్జనం రోజున పోలీసులు సూచించిన మార్గాలు, సమయ వేళలను మాత్రమే పాటించాలన్నారు. ప్రజలందరూ శాంతి, సామరస్యాలు, సోదరభావంతో పండుగను నిర్వహించుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# నత్తనడకన కొత్త పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ

-గడువు తక్కువగా ఉండటంతో లబ్ధిదారుల ఆందోళన

-గడువు పెంచాలని సిపిఐ మండల కార్యదర్శి పెద్దళ్లపల్లి ప్రభాకర్ డిమాండ్

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 10

రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినప్పటికీ, బ్రహ్మంగారిమఠం మండలంలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ అత్యంత నత్తనడకన సాగుతోందని సిపిఐ మండల కార్యదర్శి పెద్దళ్లపల్లి ప్రభాకర్ విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన గడువు సమయం చాలా తక్కువగా ఉండటంతో అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులు, దివ్యాంగులు, నిరక్షరాస్యులకు ఆన్‌లైన్ విధానంపై అవగాహన లేకపోవడం, మరోవైపు సర్వర్ సమస్యలు, సాంకేతిక లోపాలు, ధ్రువపత్రాల సేకరణలో ఆలస్యం వల్ల అనేక మంది దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. కొన్ని గ్రామ సచివాలయాల్లో సరిపడా సిబ్బంది లేకపోవడం, ఉన్న సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల దరఖాస్తుల ప్రక్రియ నిలిచిపోతోందని ఆరోపించారు. స్థానిక అధికారులు స్పందించి సచివాలయ ఉద్యోగులకు తగిన దిశా నిర్దేశం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కొత్త పెన్షన్ల దరఖాస్తు గడువును ప్రభుత్వం వెంటనే పొడిగించాలని, ఈ సమాచారాన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి, అధికారుల నిర్లక్ష్యం లేదా సాంకేతిక కారణాల వల్ల ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. పేదలకు పెన్షన్ జీవనాధారమని, ప్రభుత్వం దీనిపై తక్షణమే స్పందించి గడువు పెంపుతో పాటు దరఖాస్తుల స్వీకరణను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు సురేష్ కుమార్, సుజన్ తదితరులు పాల్గొన్నారు.



# నారాయణ పాఠశాలలో మహిళా భద్రతపై అవగాహన







-శక్తి యాప్, 112, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

వేంపల్లె సెప్టెంబరు 10 (కదిలించే వార్త):

మహిళలు, బాలికల భద్రతతో పాటు నేరాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వేంపల్లె సీఐ టి. నరసింహులు సూచించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం వేంపల్లె పట్టణంలోని పాత గండి రోడ్డులో ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ టి. నరసింహులు మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతకు శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని, అత్యవసర సమయంలో 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. బాల్య వివాహాలు, గృహహింస, బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో)పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, వాటి ప్రభావం విద్య, ఆరోగ్యం, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలు వెల్లడించరాదన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని సూచించారు. రోడ్డు భద్రతపై కూడా అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ కోరారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె. నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీల గురించి ఆలోచించింది కాంగ్రెస్ పార్టీయే

-చంద్రబాబూ.. ముఖ్యమంత్రి పదవిని బీసీలకు ఇస్తారా?

-డా. నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె సెప్టెంబరు 10 (కదిలించే వార్త):

కూటమి ప్రభుత్వంతోనే బీసీలకు బంగారు భవిష్యత్తు అంటూ టీడీపీ, కూటమి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డా. నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి పార్టీలైన టీడీపీ, బీజేపీ, జనసేనతో పాటు వైకాపా పుట్టకముందే కాంగ్రెస్ పార్టీ బీసీల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపట్టిందన్నారు. 1970 జూలై 23న కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 1793 జారీ చేసిందని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు టీడీపీ కల్పించిందని ఆ పార్టీ నేతలు చెప్పుకోవడంలో వాస్తవం లేదన్నారు. 1993లో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేయగా.. దాని ఆధారంగానే 1995లో టీడీపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించిందని తులసిరెడ్డి పేర్కొన్నారు. 2008లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీసీ విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సమానంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలు అమలు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో బీసీ కమిషన్, బీసీ కార్పొరేషన్, బీసీ డైరెక్టరేట్‌తో పాటు వివిధ బీసీ కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేశామన్నారు. బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, దోబీఘాట్లు, బీసీ స్టడీ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు గొర్రెల బీమా పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేందుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే జీవోలు జారీ చేసిందని గుర్తుచేశారు. దీన్ని బట్టి బీసీలకు నిజమైన నేస్తం కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని స్పష్టమవుతోందన్నారు. టీడీపీకి బీసీలపై నిజంగా ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి పదవిని బీసీలకు ఇవ్వాలని చంద్రబాబుకు తులసిరెడ్డి సవాల్ చేశారు.



# వేంపల్లెలో పారిశుధ్యం పడకేసింది

-30 నెలల పీఎఫ్ బకాయిలపై పంచాయతీ కార్మికుల ధర్నా..

పట్టించుకోని అధికారులు

వేంపల్లె సెప్టెంబరు 10 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు తమకు 30 నెలలుగా పీఎఫ్ బకాయిలు చెల్లించలేదని ఆరోపిస్తూ గత మూడు రోజులుగా ధర్నా చేపట్టడంతో పట్టణంలో చెత్త తొలగింపు పనులు నిలిచిపోయాయి. దీంతో ప్రధాన వీధులు, కాలనీల్లో చెత్తకుప్పలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. స్థానికుల ఫిర్యాదులతో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్, పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి రహమతుల్లా, జిల్లా కో-కన్వీనర్ దాదాపీర్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రహమతుల్లా మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిత్యం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల వేతనాల నుంచి పీఎఫ్ కోసం మినహాయించిన సొమ్ము వారి ఖాతాల్లో ఎందుకు జమ కాలేదో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడం, మరోవైపు కార్మికుల ధర్నాతో పారిశుధ్య పనులు నిలిచిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పీఎఫ్ బకాయిల వివరాలపై మండల, జిల్లా స్థాయి అధికారులు, డీపీఓ స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పారిశుధ్య కార్మికుల పీఎఫ్ బకాయిలను వారి ఖాతాల్లో జమ చేయడంతోపాటు వారి సమస్యలను పరిష్కరించాలని ప్రజల తరఫున ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు రహమతుల్లా తెలిపారు.



# వినాయక చవితి వేడుకలకు నిబంధనలు పాటించాలి

-మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి..

డీజేలకు నో: సీఐ నరసింహులు

వేంపల్లె సెప్టెంబరు 10 (కదిలించే వార్త):

వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని వేంపల్లె సీఐ నరసింహులు సూచించారు. పులివెందుల ఎస్‌డీపీఓ సమక్షంలో వేంపల్లెలో నిర్వహించిన వినాయక చవితి శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక మండపాల ఏర్పాటుకు ముందుగా అనుమతులు తీసుకోవాలని, మండపాల వద్ద విద్యుత్ భద్రత, అగ్నిప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సూచించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మైక్ వినియోగానికి సంబంధిత అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, నిర్ణీత సమయాల్లోనే మైక్‌లను వినియోగించాలని స్పష్టం చేశారు. డీజేలకు అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు లేదా అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్‌లు వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేడుకల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిర్వాహకులు, యువత బాధ్యతగా వ్యవహరించాలని సీఐ నరసింహులు కోరారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.





# ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి సమిష్టిగా పనిచేయాలి

కడప, సెప్టెంబర్ 10: కదిలించే వార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి పిలుపునిచ్చారు. గురువారం కడపలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. దజిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం ఐఎన్‌టీయూసీ (సమాఖ్య), కేకేసీ విభాగాలకు నూతనంగా నియమితులైన ఆసిఫ్ అలీఖాన్, పఠాన్ అబిద్‌ఖన్, షేక్ కలీం, షేక్ యూసుఫ్ బాషా, మస్తాన్ వలీలకు విజయజ్యోతి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళపై కత్తితో దాడి పరిస్థితి విషమం

**కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 10**

కమలాపురం మండల పరిధిలోని టి.చదిపిరాళ్ల ఎస్సీ కాలనీకి చెందిన బెల్లం మేరి పై అదే కాలనీకి చెందిన జయవర్ధన్ అలియాస్ కన్నా అనే వ్యక్తి కత్తితో పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. ఎస్ ఐ శ్రీనివాసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. మేరి తన ఇద్దరు కుమారులతో కలసి టి. చదిపిరాళ్ల ఎస్సీ కాలనీలో నివసిస్తోంది. ఉపాధి, వ్యవసాయ పనులకు వెళ్లి జీవనం సాగిస్తోంది. కాగా మేరి ఇంటి ఎదుటే ఉన్న జయవర్ధన్ అలియాస్ కన్నా రోజూ తన ప్రైవేట్ చూపిస్తూ, ఇంటి ఎదుటే మూత్రం పోస్తూ మేరిని వేధించేవాడు. గురువారం కూడా మేరి ఉపాధి పనులకు వెళ్లి ఇంటికి వచ్చాక కన్నా తిడుతున్నాడు. రోజు ఏందిరా వేధింపులు అని అతని ఇంటి గేటు వద్దకు వెళ్లి మేరి ప్రశ్నించగా జుత్తు పట్టుకుని తన ఇంట్లోని వంటగదిలోకి తీసుకెళ్లి కత్తితో పలు చోట్ల పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. మేరి వేసిన కేకలకు కాలనీ వాసులు కన్నా ఇంట్లోకి వెళ్లి ఆమె రక్షించారు. తీవ్ర రక్త స్రావంతో ఉన్న ఆమెను 108 వాహనంలోచికిత్స నిమిత్తం రిమ్స్ కు తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మేరికి ఇద్దరు కుమారులు ఉండగా ఒకరు ప్రకాశం జిల్లాలో బి.టెక్ చదువుతుండగా మరో కుమారుడు డిక్సన్లో పని చేస్తున్నారు.





## విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో కొరత -- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 10**

జెడ్పీ పాఠశాల లింగాలలో ఘటనపై తక్షణ విచారణ జరపాలని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల శ్యామ్ మరియు వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం కడప నగర అధ్యక్షులు శివ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగాల మండలంలోని జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు అందించాల్సిన మధ్యాహ్న భోజనం సరిపడా లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర వంటశాల నుంచి తక్కువ పరిమాణంలో భోజనం సరఫరా కావడంతో కొంతమంది విద్యార్థులకు సరిపడా ఆహారం అందలేదని ఆరోపణలు వస్తున్నాయి.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న దృశ్యాల్లో విద్యార్థులు వడ్డించిన పాత్రల అడుగున మిగిలిన కొద్దిపాటి ఆహారాన్ని తీసుకునేందుకు ప్రయత్నిస్తున్న పరిస్థితి కనిపించడం బాధాకరం. పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజూ అందాల్సిన మధ్యాహ్న భోజనంపై అధికారులు ఎంతటి పర్యవేక్షణ చేస్తున్నారనే ప్రశ్నలు ఈ ఘటనతో తలెత్తుతున్నాయి. అయితే ప్రస్తుత టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో విద్యార్థులు సగం కడుపుతో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నాయకులు పేర్కొన్నారు విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తుతో ముడిపడి ఉన్న మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించరాదని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నాయకులు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కడప నగర ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు




# రక్తదానంలోనూ మహిళల స్ఫూర్తి

**కడప, సెప్టెంబర్ 10: కదిలించే వార్త**

కడప, అన్నమయ్య జిల్లాల స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్త వారోత్సవాల్లో భాగంగా కడప కొత్త బస్టాండ్ సమీపంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జేబీవీఎస్ ది ప్రిజర్వేర్ సేవా సమితి, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి విద్యార్థినులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు.ముఖ్యఅతిథి ఎస్. సునీత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నట్లే రక్తదానంలోనూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. కే. లలిత మాట్లాడుతూ విద్యార్థినుల ఉత్సాహం మహిళా సాధికారతకు నిదర్శనమన్నారు. కళాశాల డీన్ ఎల్. అనంతలక్ష్మి మాట్లాడుతూ రక్తదానం ద్వారా విద్యార్థినులు సామాజిక బాధ్యతను చాటుకున్నారని కొనియాడారు. రక్తదాతలకు ఆకుల సహస్ర ఆధ్వర్యంలో రిఫ్రెష్‌మెంట్, నోట్‌బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ. విజయ్‌కుమార్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, జేబీవీఎస్ సభ్యులు, రిమ్స్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ సంధ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాల్లో భక్తులకు విశేష సేవలందించండి టిటిడి జేఈవో హెచ్ అండ్ ఈ శ్రీ ప్రభల గోపినాథ్

**-డిప్యూటేషన్ ఉద్యోగులకు శ్వేత ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సు**

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 10 సెప్టెంబర్**

తిరుపతిలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహించే టిటిడి ఉద్యోగులు భక్తులకు అంకితభావంతో విశేష సేవలందించాలని టిటిడి జేఈవో హెచ్‌అండ్‌ఈ ప్రభల గోపినాథ్ కోరారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో డిప్యూటేషన్ ఉద్యోగుల కోసం శ్వేత ఆధ్వర్యంలో గురువారం శ్వేత భవనంలోని శ్రీ వేంగమాంబ సమావేశ మందిరంలో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల సమయంలో లక్షలాది మంది భక్తులకు సేవలందించే ఉద్యోగులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉద్యోగులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించగలరని అన్నారు. మధుమేహాన్ని ప్రారంభ దశలోనే గుర్తించడం ఎంతో ముఖ్యమని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని సకాలంలో గుర్తించి నియంత్రించవచ్చని తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు క్రమబద్ధమైన శారీరక శ్రమ, సమతుల్య పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని సూచించారు. మధుమేహాన్ని ముందుగానే గుర్తించి, క్రమమైన పరీక్షలు, సరైన చికిత్సతో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని చెప్పారు. అనంతరం బ్రహ్మోత్సవాల సమయంలో ఉద్యోగులు తమ రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను ఎప్పటికప్పుడు పరిశీలించుకునేందుకు వీలుగా జేఈవో చేతుల మీదుగా గ్లూకోమీటర్లను పంపిణీ చేశారు. సమతుల్య పోషకాహారం తీసుకోవడం, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లను సరైన మోతాదులో తీసుకోవడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవచ్చన్నారు. రక్తంలో చక్కెర స్థాయి, హెచ్‌బీఏ1సీ, రక్తపోటు, కొలెస్ట్రాల్, శరీర బరువు తదితర అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించుకోవాల్సిన అవసరాన్ని వివరిస్తూ 'నో యువర్ డయాబెటిస్ నంబర్స్' ప్రాముఖ్యతను వివరించారు. మధుమేహ నియంత్రణలో పోషకాహారం ప్రాధాన్యతపై సీనియర్ డైటిషియన్ డా. మానస కోసిరెడ్డి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు శారీరక వ్యాయామం ప్రాధాన్యతపై ఫిజియోథెరపిస్ట్ డా. వినయ్, డా. సంధ్యారాణి తదితరులు అవగాహన కల్పించారు. అనంతరం ఉద్యోగులకు మధుమేహ పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. గ్లూకోమీటర్లను కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీఎంవో డా. కుసుమ కుమారి, దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, శ్వేత ఏఈవో శ్రీమతి అరుణా దేవి, సూపరింటెండెంట్ శ్రీమతి సుశీల, సీనియర్ అసిస్టెంట్ ఎల్.సిఎస్ రవికుమార్, వైద్య నిపుణులు, పెద్ద సంఖ్యలో డిప్యూటేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## మంత్రి సత్యకుమార్ సూచన మేరకు హ్యాండ్లూమ్ కార్యాలయాన్ని సందర్శించిన హరీష్ బాబు

**-చేనేత పెన్షన్లపై హరీష్ బాబు ప్రత్యేక దృష్టి.. హ్యాండ్లూమ్ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలన**

**-అర్హత ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి పెన్షన్ అందేలా చర్యలు చేపట్టాలి -- హరీష్ బాబు**

**-హ్యాండ్లూమ్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలి -- హరీష్ బాబు**

**-చేనేత కార్మికులకు పెన్షన్ భరోసా.. సర్టిఫికెట్ల జారీలో జాప్యం వద్దు -- హరీష్ బాబు**

**-సర్టిఫికెట్ల జారీలో వేగం పెంచాలని అధికారులను సూచించిన హరీష్ బాబు....**

**ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 10:--**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, సూచన మేరకు ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ధర్మవరం మార్కెట్ యార్డులోని హ్యాండ్లూమ్ కార్యాలయాన్ని సందర్శించారు. నూతనంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లో భాగంగా కొత్త చేనేత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే చేనేత కార్మికులకు అవసరమైన హ్యాండ్లూమ్ సర్టిఫికెట్ జారీ ప్రక్రియపై అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... ప్రభుత్వం నూతనంగా చేనేత తదితర వృత్తి ఆధారిత పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణకు అవకాశం కల్పించిందని తెలిపారు. కొత్త చేనేత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే వారికి హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖకు సంబంధించిన సర్టిఫికెట్ అవసరమని, ఈ నేపథ్యంలో సర్టిఫికెట్ కోసం కార్యాలయానికి వచ్చే చేనేత కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ దరఖాస్తు మార్గదర్శకాలలో చేనేత పెన్షన్‌కు హ్యాండ్లూమ్ అండ్ టెక్ స్టైల్స్ శాఖ సర్టిఫికెట్ అవసరమైన పత్రంగా పేర్కొన్న విషయాన్ని ఆయన తెలిపారు. మగ్గం కలిగి, ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి పెన్షన్ అందేలా అధికారులు చొరవ తీసుకోవాలని హరీష్ బాబు సూచించారు. హ్యాండ్లూమ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను త్వరితగతిన పరిశీలించి, అవసరమైన వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి సర్టిఫికెట్లు అందించాలని కోరారు. దరఖాస్తుదారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా, ప్రక్రియను సులభతరం చేయాలని తెలిపారు. అలాగే హ్యాండ్లూమ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ అక్నాలెడ్జ్మెంట్ తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. దీంతో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి తన దరఖాస్తు స్వీకరించబడిందా లేదా, తదుపరి దశలో ఉందా అనే విషయంపై స్పష్టత పొందడంతో పాటు, అవసరమైన సందర్భంలో దరఖాస్తు స్థితిని తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అర్హత కలిగిన ఒక్క చేనేత కుటుంబం కూడా పెన్షన్ వంటి సంక్షేమ పథకాలకు దూరం కాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని హరీష్ బాబు తెలిపారు. చేనేత కార్మికులకు సర్టిఫికెట్ల జారీ నుంచి పెన్షన్ మంజూరు వరకు ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.



# ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ప్రకాశం పార్కును అభివృద్ధి చేయండి.

**-కమిషనర్ ఎం.జయకృష్ణ.**



**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 10 సెప్టెంబర్**

తిరుపతిలో వాకర్స్, సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేలా ప్రకాశం పార్కును అభివృద్ధి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులను ఆదేశించారు. తిరుమల బైపాస్ రోడ్డులో ఉన్న ప్రకాశం పార్క్‌ను కమిషనర్ ఎం.జయకృష్ణ గురువారం పరిశీలించారు. పార్క్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్క్‌లో త్రాగునీటి సదుపాయం కల్పించాలని, కూర్చోవడానికి బెంచీలు తక్కువగా ఉన్నందున మరిన్ని ఏర్పాటు చేయాలని వాకర్స్ కోరారు. అలాగే యోగా చేసుకునేందుకు ప్రత్యేక సదుపాయం కల్పించాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పార్క్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు కమిషనర్ సూచించారు. పార్క్ ముందు వాహనాలను ఇష్టానుసారంగా నిలుపుతున్నారని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలియజేయగా, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డీఈ రమణ, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, సిబ్బంది ఉన్నారు.

# తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ!



**తిరుపతి కదిలించే వార్త 10 సెప్టెంబర్**

తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం,మాజీ మేయర్ శ్రీ శిరీష ముఖ్య అతిధులుగా విచ్చేసి తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ముఖ్య అతిధులు ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి నగరపాలక సంస్థ మాజీ మేయర్ డాక్టర్ శిరీష, కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ సభ్యులు నవీన్ కుమార్ రెడ్డి,గుండాల గోపీనాథ్లు లు మాట్లాడుతూ. తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలతో పాటు వినాయక చవితి పండుగ కలిసి రావడంతో సుదూర ప్రాంతాలనుంచి తిరుమలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా వీధులలో విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు తిరుపతిలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరిని ఆహ్వానించి వినాయక చవితి కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం చాలా సంతోషదాయకమని అతిధులు కొనియాడారు తిరుపతిలో ఏర్పాటు చేసే మండపాల నిర్వాహకులు కమిటీ సూచనలను ప్రభుత్వాధికారుల సలహాలను తప్పకుండా పాటించి వీధుల మధ్యలో నగర ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా మండపాలు ఏర్పాటు చేయరాదని,అశ్లీల నృత్యాలు డీజే పాటలు పూర్తిగా నిషేధించి భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, మాజీ మేయర్ డాక్టర్ శిరీష, కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు గుండాల గోపీనాథ్, నవీన్ కుమార్ రెడ్డి, మాంగాటి గోపాల్ రెడ్డి మల్లికార్జున్, వెంకయ్య,మునిరత్నం, ఎస్వీఎం వెంకటేష్ గుండాల గోపీనాథ్ రెడ్డి కరాటే శీను, హేమ కిరణ్, రఘురాం రెడ్డి, చెన్నం నవీన్, పెరియ స్వామి రామ్ కుమార్, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మల్లారపు రవిప్రసాద్, వరప్రసాద్, కారణాటం మురళి, మల్ల కుప్పం శేఖర, చంద్ర, వాసు, గోపి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకతకు పెద్ద పీట వేసి..పేద కుటుంబాలకు అండగా నిలిచాం..ఎమ్మెల్యే అమిలినేని

**-వైసీపీ ప్రభుత్వంలో పోస్టును బట్టి డబ్బులకు ఉద్యోగాలు అమ్ముకున్నారు..**

**- పేద ప్రజలకు అండగా నిలిచి వారికి సేవ చేసేందుకు మా ప్రభుత్వం మేము పనిచేస్తున్నాం**

**- ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు**





**కళ్యాణదుర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 10 :**

కూటమి ప్రభుత్వం పారదర్శకతకు పెద్ద పీట వేసి ఎక్కడా ఎలాంటి అవినీతికి పాల్పడకుండా పేద కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించి వారికి అండగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పేర్కొన్నారు..నేడు ప్రజావేదికలో కంబదూరు, కళ్యాణదుర్గం ప్రాజెక్ట్ ల పరిధిలోని 38 మందికి అంగన్వాడీ ఆయాలుగా ఉద్యోగ నియామకాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి చేతుల మీదుగా అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అవినీతికి మారుపేరుగా ఉండి అంగన్వాడీ టీచర్, ఆయా పోస్టులకు రేటు పెట్టి మరి పేదలతో ఆడుకున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ సంస్కృతికి తెరదించి పారదర్శకతకు పెద్ద పీట వేసామని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ గారి సహకారంతో పేద ప్రజలకు అండగా నిలబడటం కోసం పనిచేస్తున్నామని తెలిపారు..ఎక్కడ ఏ ఒక్కరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా, పేద కుటుంబాలకు ఉద్యోగాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు..ఎలాంటి పొరపాట్లకు, చిన్నారులకు సక్రమంగా అన్ని అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఉద్యోగాలు పొందిన వారికి సూచించారు...

# పోతుల లక్ష్మీనరసింహులు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నారా భువనేశ్వరుల పెళ్లిరోజు సంబరాలు





**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 10 :**

ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు ఆధ్వర్యంలో చేనేత కులాల ఐక్యవేదిక ప్రతినిధులు కలసి అనంతపురం నగరంలో దేవాంగ భవనం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీమతి నారా భువనేశ్వర్ల పెళ్లిరోజు సందర్భంగా కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోతుల లక్ష్మీనరసింహులు, ఆర్.మహాదేవ ప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్రం బాగు కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ట్రస్టును సమర్థవంతంగా నిర్వహిస్తున్న శ్రీమతి భువనేశ్వరి దంపతులకు చేనేతలు శుభాకాంక్షలు అందజేశారు. రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని అన్నారు. అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమ నిరుద్యోగులకు ఒక వరం లాంటిదని కొనియాడారు యుద్ధ విమానాల తయారీ కేంద్రాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లాకు తేవడం జిల్లా ప్రజలు హర్షించడం జరిగిందని తెలిపారు చేనేత కళాకారులకు ఉచిత విద్యుత్తును అందించడం చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడారు నేతన్న సేవలో పథకం ద్వారా 25 వేల రూపాయలు అందించడం ఓ చరిత్ర అని కొనియాడారు. 50 ఏళ్లకే చేనేత కళాకారులకు పెన్షన్ ను అందించడం చేనేతలను ఆర్థికంగా సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 34% బీసీలకు కేటాయించడం బీసీల పార్టీ తెలుగుదేశం పార్టీ అని నిరుపితమైందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో చేనేతలకు తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీ, జనసేన పార్టీ బీ- ఫాములు అందించి రాజకీయంగా రాజ్యాంగబద్ధ పదవులను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నర్సింహులు, చిల్లాల కృష్ణమోహన్, పామిశెట్టి నాగరాజు, లింగం ఆదినారాయణ,దాసరి సూర్యనారాయణ, దాసరి చంద్రకళ, మాదన జయప్రకాష్, నిమ్మల సదాశివణ్, ఈశ్వర ప్రసాద్,బద్దల మంజునాథ్, శివ శేఖర్,చిదంబరయ్య, గుర్రం లక్ష్మీనారాయణ ,కరియప్ప తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులకు ఎమ్మెల్యే దగ్గుపాటి వివాహ శుభాకాంక్షలు

**-అర్బన్ టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 10 :**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా భువనేశ్వరి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి దంపతులకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న ఆయన మరింత కాలం ప్రజలకు సేవలు అందించేలా ఆ దేవుడు ఆశీస్సులు ఇవ్వాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## విద్యుత్ ఇంజినీరింగ్‌లో కృత్రిమ మేధస్సు అనువర్తనాలపై పాఠ్యపుస్తకం ప్రచురణ

**అనంతపురం రూరల్, కదిలించే వార్త, సెప్టెంబర్ 10 :**



అనంతపురం: విద్యుత్ ఇంజినీరింగ్ రంగంలో కృత్రిమ మేధస్సు సాంకేతికత వినియోగంపై "విద్యుత్ ఇంజినీరింగ్‌లో కృత్రిమ మేధస్సు అనువర్తనాలు" పేరుతో రూపొందించిన పాఠ్యపుస్తకాన్ని డా. జి. శ్రీనివాసన్, డా. బి. హరిప్రసాద్ రచించారు. విద్యుత్ ఇంజినీరింగ్ రంగం వేగంగా ఆధునిక సాంకేతికత వైపు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు రచయితలు తెలిపారు. విద్యుత్ వ్యవస్థల పర్యవేక్షణ, లోపాల గుర్తింపు, విద్యుత్ డిమాండ్ అంచనా, విద్యుత్ వ్యవస్థల విశ్లేషణ, స్వయంచాలకీకరణ, స్మార్ట్ గ్రిడ్ వంటి ఆధునిక రంగాల్లో కృత్రిమ మేధస్సు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ పుస్తకం ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ పుస్తకాన్ని పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఆవిష్కరించిన సందర్భంగా కళాశాల చైర్మన్ డా. క్రిష్ణ కిషోర్, ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ బాబు, మేనేజ్‌మెంట్ రిప్రజెంటేటివ్ శ్రీ కె. శ్రీకాంత్ రెడ్డి, ఈఎం శ్రీ అనురాగ్ రెడ్డి, ఏఓ డా. కె. మనోహర్ రెడ్డి రచయితలను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ డా. క్రిష్ణ కిషోర్ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం సంప్రదాయ ఇంజినీరింగ్ పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రస్తుతం పరిశ్రమల్లో వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం, స్వయంచాలకీకరణ వంటి ఆధునిక సాంకేతికతలపై కూడా అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా సంస్థల్లో ఇటువంటి పుస్తకాలు, పరిశోధనాత్మక రచనలు వెలువడటం విద్యార్థుల్లో నూతన ఆలోచనలు, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదికే పరిమితం చేయకుండా, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తోందన్నారు. విద్యుత్ ఇంజినీరింగ్‌తో కృత్రిమ మేధస్సు సాంకేతికతను అనుసంధానం చేసే అంశాలపై రూపొందిన ఈ పుస్తకం విద్యార్థులు, అధ్యాపకులకు ఉపయోగకరమైన విద్యా వనరుగా నిలుస్తుందని పేర్కొన్నారు. రచయితలు డా. జి. శ్రీనివాసన్, డా. బి. హరిప్రసాద్ మాట్లాడుతూ, విద్యుత్ ఇంజినీరింగ్‌లో కృత్రిమ మేధస్సు వినియోగానికి సంబంధించిన ప్రాథమిక అంశాలతో పాటు, ఆధునిక అనువర్తనాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ రంగంలో కృత్రిమ మేధస్సు ఆధారిత పరిష్కారాలకు పెరుగుతున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థుల్లో ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి పెంచడం ఈ పుస్తక ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు. పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బోధనతో పాటు పరిశోధన, సాంకేతిక నైపుణ్యాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన విద్యను ప్రోత్సహించే దిశగా ఇటువంటి విద్యా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.

# ఫీజుల వసూళ్లేనా.. పిల్లల భద్రత అక్కర్లేదా?

**-ట్రెల్లీస్ స్కూల్ ఘటనపై సీఐటీయూ ఆందోళన**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 10 :**

అనంతపురం: ట్రెల్లీస్ పాఠశాలలో ఎనిమిదేళ్ల బాలిక పట్ల సిబ్బంది అసభ్యంగా ప్రవర్తించిన ఘటనపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదుపై పాఠశాల యాజమాన్యం స్పందించిన తీరుపై విచారణ జరపాలని, బాలిక భద్రతకు తగిన చర్యలు ఎందుకు తీసుకోలేదో యాజమాన్యం సమాధానం చెప్పాలని కోరారు. ఆధునిక భద్రతా సౌకర్యాలు అందుబాటులో ఉన్నప్పటికీ పాఠశాలలో తగిన భద్రతా చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు యాజమాన్యమే ప్రధాన బాధ్యత వహించాలని, సిబ్బంది నియామకంలో పూర్వచరిత్ర పరిశీలన, పాఠశాల ప్రాంగణంలో నిరంతర పర్యవేక్షణ, అవసరమైన భద్రతా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. భారీగా ఫీజులు వసూలు చేసే పాఠశాలల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా పేరెంట్స్ కమిటీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రభుత్వం, యాజమాన్యాలను ప్రశ్నించారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యాశాఖ నిబంధనలు, బాలల భద్రతా ప్రమాణాలు అమలవుతున్నాయా లేదా పర్యవేక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నాగేంద్ర కుమార్ అన్నారు. అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థుల భద్రతపై గతంలో వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను సమీక్షించాలని కోరారు. మండల విద్యాధికారుల దీర్ఘకాలిక పోస్టింగులు, బదిలీలు, పాఠశాలల తనిఖీల తీరును ప్రభుత్వం పారదర్శకంగా సమీక్షించాలని అన్నారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల బాధ్యతతో పాటు, పర్యవేక్షణలో ప్రభుత్వ జవాబుదారీతనం కూడా స్పష్టంగా ఉండాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. పోక్సో కేసులో దర్యాప్తును వేగంగా, నిష్పక్షపాతంగా పూర్తి చేసి, నేరం నిర్ధారణైతే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. బాలల భద్రతా నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని నాగేంద్ర కుమార్ డిమాండ్ చేశారు.

# వైద్యానికి డబ్బు కొరత అడ్డంకి కాకూడదు.. ప్రజల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యం -- మంత్రి సత్యకుమార్ యాదవ్

**-సర్వైకల్ మైలోపతి బాధితుడికి రూ.1,21,427 సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి**
**-- వెంకట్ దీక్షిత్ కుటుంబానికి మంత్రి చేతుల మీదుగా అందజేత**
**-వైద్య చికిత్స కోసం కుటుంబ సభ్యుల వినతి.. వెంటనే స్పందించి SVIMSలో చికిత్సకు మార్గం సుగమం చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అమరావతి, కదిలించే వార్త, సెప్టెంబర్ 10:--**

ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద కుటుంబాల్లో ఎవరి వైద్య చికిత్సకు ఆటంకం కలగకూడదని, అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలవడమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలపై వెంటనే స్పందిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా అర్హులకు అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధర్మవరం పట్టణంలోని యాదవ వీధికి చెందిన వల్లంసెట్టి వెంకట్ దీక్షిత్ కొంతకాలంగా సర్వైకల్ మైలోపతి (Cervical Myelopathy) వ్యాధితో బాధపడుతున్నారు. వ్యాధి కారణంగా అవసరమైన వైద్య చికిత్స పొందాల్సి ఉండగా, చికిత్సకు అయ్యే ఖర్చులను భరించే ఆర్థిక స్థోమత లేక ఆయన కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో వెంకట్ దీక్షిత్ కుటుంబ సభ్యులు మంత్రి సత్యకుమార్ యాదవ్ గారిని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని, వైద్య చికిత్స అవసరాన్ని, కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యుల ఆవేదనను, బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకున్న మంత్రి గారు వెంటనే స్పందించి, అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టారు. వెంకట్ దీక్షిత్‌కు అవసరమైన చికిత్స అందించేందుకు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (SVIMS) లో వైద్యం పొందేలా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకంగా లేఖ రాశారు. మంత్రి చొరవతో సీఎంఆర్ఎఫ్ పరిధిలో రూ.1,21,427 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (LOC) మంజూరైంది. మంజూరైన ఈ సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా వెంకట్ దీక్షిత్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా, వైద్యం పొందాల్సిన సమయంలో ప్రజలకు ప్రభుత్వం అండగా ఉండాలి. ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ఎలాంటి ఇబ్బంది వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే, సాధ్యమైనంత వేగంగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తాను అని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్స కోసం కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అందించే సహాయాన్ని వేగంగా అందేలా చేయడం, బాధిత కుటుంబాలకు భరోసా కల్పించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.



మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,21,427 సహాయం మంజూరు కావడం, దానిని స్వయంగా మంత్రి కుటుంబ సభ్యులకు అందజేయడం పట్ల వెంకట్ దీక్షిత్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కష్ట సమయంలో తమ సమస్యను అర్థం చేసుకుని వెంటనే స్పందించి, తిరుపతిలోని SVIMSఽ చికిత్స పొందేందుకు ఆర్థిక సహాయం అందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ కి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయని మీరా డీఎస్సీ గురించి మాట్లాడేది

**-వైసిపి నేతలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం**
**-20 మందికి రూ.17.82 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన దగ్గుపాటి**
**-గత ఐదేళ్లలో 80లక్షలు కూడా ఇవ్వలేదన్న ఎమ్మెల్యే**
**-కరవు ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ హబ్ గా మార్చారన్న ఎమ్మెల్యే**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 10 :**

గత ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టులు కూడా భర్తీ చేయని నాయకులు.. ఈరోజు మెగా డీఎస్సీ గురించి మాట్లాడుతున్నారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన 35వ విడత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 20 మందికి 17 లక్షల 82వేల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు 713 మందికి 7కోట్ల 12లక్షల రూపాయల మేర ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. కేవలం రెండేళ్లలోనే ఇంతమందికి సాయం చేశామని.. అయితే గత వైసీపీ పాలనలో కనీసం 80 లక్షల రూపాయలు కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించలేదన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి వెళ్లిపోతే.. కేవలం ఏడాదిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టారన్నారు. ఓవైపు మంత్రి నారా లోకేష్





ఇంకోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలన రాష్ట్రానికి 25 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయన్నారు. గతంలో రాయలసీమ అంటే కరవు ప్రాంతంగా చెప్పుకునే వారని ఇప్పుడు అదే ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ హబ్ గా మార్చారన్నారు. అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలకు ప్రతిష్ఠాత్మక కంపెనీలు తీసుకొచ్చారన్నారు. పుట్టపర్తి ప్రాంతానికి లక్ష కోట్ల పెట్టుబడితో డిఫెన్స్ ఇండస్ట్రీని తీసుకొచ్చారన్నారు. తద్వారా లక్ష మందికి ఉపాధి కల్పించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకంతోనే 16,347 పోస్టుల ఉపాధ్యాయ పోస్టులను మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేశారన్నారు. అత్యంత పారదర్శకంగా ఈ ప్రక్రియను 148 రోజుల్లో పూర్తి చేశారన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ విద్యా సంస్థల్లో పిల్లలు చేరే విధంగా మార్పులు తీసుకొచ్చారన్నారు. గతంలో ఉపాధ్యాయులను బాత్రూంల వద్ద, వైన్ షాపుల వద్ద ఉంచి అవమానించిన వైసీపీ వారు ఈరోజు మెగా డీఎస్సీ గురించి మాట్లాడుతున్నారన్నారు. అసలు వారికి డీఎస్సీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. హంద్రీనీవా గతంలో కేవలం 1800 క్యూసెక్కులు మాత్రమే ఉండేదని.. ఇప్పుడు ఏకంగా 4వేల క్యూసెక్కులకు పెంచి శ్రీశైలం నుంచి నీరు తీసుకొస్తున్నారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఈ రెండేళ్లలో 1296 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. 250 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌళిక వసతులు కల్పించామన్నారు. రానున్న రోజుల్లో మరో 310 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**తిరుమల, కదిలించే వార్త, సెప్టెంబర్ 10 :**

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు దర్శించుకున్నారు. గురువారం సందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకుని స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను వీరికి అందజేశారు. అనంతరం వేద పండితులు పూల నాగరాజు, గుమ్మనూరు జయరాం కి వేదాశీర్వచనాలు అందించారు. శ్రీవారి ఆశీస్సులు కూటమిల ప్రభుత్వంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# భారీగా పట్టుబడ్డ గంజాయి

**-తనిఖీల్లో పది కేజీల గంజాయి స్వాధీనం చేసుకొన్న గండేపల్లి పోలీసులు**

**గండేపల్లి,సెప్టెంబర్ 10 (కదిలించే వార్త )**

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం జెడ్. రాగంపేట ఎన్‌హెచ్--16 వద్ద గండేపల్లి పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.విశాఖపట్నం నుంచి గంజాయి సేకరించి బెంగళూరుకు తరలిస్తున్న వ్యక్తిని పరిణయ ఫంక్షన్ హాల్ సమీపంలో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.గండేపల్లి ఎస్సై యు.వి. శివ నాగబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో 10.356 కిలోల గంజాయి పట్టుబడింది.నిందితుడు రెండు నల్లటి బ్యాగుల్లో, అందులో ఒకటి ట్రాలీ బ్యాగ్‌లో మొత్తం 13 ప్యాకెట్లుగా గంజాయిని అమర్చి రవాణా చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.రెండు ఖరీదైన మొబైల్ ఫోన్లు స్వాధీనం నిందితుడి వద్ద నుంచి సాంసంగ్ గెలాక్సీ ఎస్24 అల్ట్రా, ఐఫోన్--14 మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.విశ్వసనీయ సమాచారంతో ఆపరేషన్ ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం ఎస్‌డీపీవో ఏబీజీ తిలక్ పర్యవేక్షణలో, జగ్గంపేట సీఐ బి. తిరుపతిరావు ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.తహసీల్దార్, ఈగల్ టీం సమక్షంలో తనిఖీలు తహసీల్దార్, ఈగల్ టీం సమక్షంలో తనిఖీలు నిర్వహించి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై గండేపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 224/2026గా ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన

**-మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక చైతన్య కార్యక్రమం**
**-నిర్వహించిన జగ్గంపేట పోలీసులు**

**జగ్గంపేట సెప్టెంబర్ 10 (కదిలించే వార్త)**

కాకినాడ జిల్లా ఎస్పీ జి . బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా పెద్దాపురం డి.ఎస్.పి ఏ బి జి తిలక్, జగ్గంపేట సిఐ బి తిరుపతి రావు,ఇంచార్జ్ జగ్గంపేట ఎస్. ఐ యు వి శివ నాగ బాబు జగ్గంపేట గవర్నమెంట్ జూనియర్ కాలేజ్లో విద్యార్థినీ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహిస్తూ మహిళలు, చిన్నారుల భద్రత, శక్తి యాప్ డౌన్లోడ్ గురించి,సైబర్ నేరాలు ,మోసాలు నివారణ మరియు డ్రగ్స్ వద్దు బ్రో , ఈగల్ క్లబ్ , లవ్ ట్రాప్స్, యాంటీ ర్యాగింగ్ , సామాజిక బాధ్యత లపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలపై నేరాల నివారణ, మహిళా చట్టాలు, బాల్య వివాహాల దుష్పరిణామాలు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, సైబర్ మోసాల, నేరాల నుంచి రక్షణ, రోడ్డు భద్రతా నియమాలు,శక్తి యాప్ వినియోగం, లవ్ ట్రాప్స్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కు పాల్పడ కూడదని అదే విధంగా కాలేజీకి వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ఎటువంటి ఇబ్బంది ఉన్న వెంటనే 100 లేదా 112 లేదా శక్తి యాప్ లేదా సిఐ నెంబర్ 9440796529 లేదా జగ్గంపేట ఎస్సై నెంబర్ 9440796569 కు గాని తెలియజేయాలని , శక్తి టీమ్స్ సేవలు వినియోగిం చుకోవాలని ,తదితర అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని, అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేస్తూ, సమాజంలో సురక్షిత వాతావరణం ఏర్పడేందుకు ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఇంటి నేరాలు, బ్యాగ్ లిఫ్టింగ్, బైక్ దొంగతనాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వారికి తెలిపి వారి తల్లిదండ్రులకు మరియు చుట్టుపక్కల వారికి కూడా తెలియజేయాలని చెప్పడం జరిగింది.కాలేజీ ప్రాంగణంలో ద్విచక్ర



వాహనాలలో తిరగరాదని, బస్ షెల్టర్ వద్ద బస్ వచ్చిన ఎక్కకుండా చిట్ చాట్ సేస్తూ కూర్చో రాదని, ర్యాగింగ్ కు పాల్పడిన , ఈవ్ టీజింగ్ కు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమశీ లో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ గారు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీసుల బస.. ప్రజా భద్రతపై విస్తృత అవగాహన..





మదనపల్లె క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 10 :

అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్,. ఆదేశాలతో పోలీసులు జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో రాత్రి బస చేస్తూ ప్రజా భద్రతపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా మహిళలు, చిన్నారుల రక్షణ, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలనతో పాటు హెల్మెట్ వాడకం, రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యపరుస్తున్నారు. అలాగే, రాబోయే వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై కమిటీలకు సూచనలు చేయడంతో పాటు, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణం ఉండేలా ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని వారు కోరారు.

## సెప్టెంబరు 12న ధర్మవరంలో జరిగే సత్యసాయి జిల్లా బహుజన ఉద్యోగుల న్యాయభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

-రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఈ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ పిలుపు.



అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 10 :

అనంతపురం జిల్లా కేంద్రంలో ని ఉపాధ్యాయ భవనం నందు ధర్మవరంలో జరిగే బహుజన ఉద్యోగస్తుల న్యాయభేరి పోస్టర్లను విడుదల చేయడం జరిగింది రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నారాయణ నాయక్ గారు మాట్లాడుతూ..... బీసీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయాలి. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్లను పెంచాలి. అత్యున్నత న్యాయస్థానాలలో రిజర్వేషన్లను అమలు చేయాలి. ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ ( టెట్) నుండి పూర్తిగా నిర్ణయింపు ఇవ్వాలి. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు రెగ్యులరైజ్ చేసి, ఆ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలి. ఉద్యోగస్తులకు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి. బీసీలకు చట్టసభల్లో 44% రిజర్వేషన్లను అమలు చేయాలి. పిఆర్సి కమిటీని నియమించి వెంటనే ప్రకటించాలి. బహుజన వర్గాలకు సామాజిక న్యాయం జరిగే వరకు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఈ ఎఫ్ ) జాతీయ అధ్యక్షులు జి నాగభూషణం , ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర కో– కన్వీనర్ జి శ్రీనివాసులు జి శ్రీనివాసులు మావిటి శ్రీరాములు ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీహరి ఆర్ ఇ ఎఫ్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎన్ రాఘవేంద్రరావు డ్వామా రాజారావు జలంధర్ సుధాకర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## మన బడి - మన భవిష్యత్తు పనులపై కమిషనర్ సమీక్ష

-విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యం - ప్రమాదకర పాఠశాల భవనాలపై కమిషనర్ ఆరా

-మున్సిపల్ పాఠశాలల్లో మౌలిక వసతులకు మహర్దశ - యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశం





అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 10 :

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అనంతపురం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన అర్బన్ మండల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు ఉదయం 11:00 గంటలకు జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన " మన బడి - మన భవిష్యత్తు " పనుల పురోగతిపై సమీక్షించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి రాజు రాజశేఖర్, జుజు షకీర్ హుస్సేన్, వీజూ వెంకటస్వామి, జీ. చరిత రాణి గార్లతో కలిసి కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలో " మన బడి - మన భవిష్యత్తు " నిధుల వినియోగం, చేపట్టిన మౌలిక వసతుల పనులు, ఖర్చు చేసిన నిధులు మరియు మిగిలి ఉన్న బ్యాలెన్స్ పై ఆరా తీశారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించడం జరిగింది. అలాగే, పాఠశాలల్లో చిన్న చిన్న మరమ్మతులు ఉన్న యెడల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అందరూ ఎస్టిమేట్స్ ప్రిపేర్ చేసి, ప్రధానోపాధ్యాయులతో కలిసి పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అరవింద్ ఘోష్ మున్సిపల్ స్కూల్ మరియు చిన్న నేతాజీ మున్సిపల్ స్కూల్ భవనాలు చాలా కాలం క్రితం నిర్మించబడి, ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరాయని, గోడలకు పగుళ్లు ఏర్పడి, పైకప్పు పెచ్చులు ఊడిపోతూ ఏ క్షణంలోనైనా కూలిపోయే ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయని గుర్తించి, వాటిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా, నగరంలోని ఇతర మున్సిపల్ పాఠశాలల్లో ఉన్న చిన్న చిన్న మరమ్మతులు – మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, తరగతి గదుల ఫ్లోరింగ్, విద్యుత్ వైరింగ్ వంటి సమస్యలకు సంబంధించి, ఆయా సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వెంటనే అంచనాలు తయారు చేసి, సంబంధిత ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకుని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమీక్షా సమావేశానికి అనంతపురం మున్సిపల్ స్కూళ్ల అందరూ ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఇన్చార్జి అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక వృద్ధికి జిల్లాలే చోదక శక్తులు






-అవకాశాలను అన్ లాక్ చేస్తేనే జీఎస్డీపీ లక్ష్యం సాధ్యం

-పెట్టుబడుల్ని ఆకర్షించేలా అక్టోబరులో ప్రాంతీయ సదస్సులు

-8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

-2026--27 వృద్ధిరేటు అంచనా 13.44 శాతంగా నమోదైందన్న అధికారులు

అమరావతి, కదిలించే వార్త, సెప్టెంబర్ 10 :-

జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకునేలా జిల్లాల్లో ఉన్న అవకాశాలను అన్‌లాక్ చేయాలని, స్థానిక వనరులను సమర్థంగా మార్కెటింగ్ చేసుకుని సంపద సృష్టించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. జిల్లాల వారీగా వృద్ధి సమాచారాన్ని మంత్రులు, కలెక్టర్లకు అందించేలా ఆర్టీజీఎస్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెట్టుబడుల గ్రౌండింగ్, జీఎస్డీపీ సహా వివిధ అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ధరల సూచీ సహా వివిధ అంశాలను పరిగణించేందుకు 2022-23ను బేస్ ఇయర్ గా కేంద్రం నిర్ధారించిందని అధికారులు తెలిపారు. ప్రస్తుత ధరల మేరకు 2026--27 వృద్ధిరేటు అంచనా 13.44 శాతంగా నమోదైందని వెల్లడించారు. వ్యవసాయ అనుబంధ రంగాల జీవీఏ వృద్ధిరేటు 2026--27 తొలి త్రైమాసికంలో 14.19 శాతానికి పెరిగిందని, పరిశ్రమల రంగంలో 14.81 శాతం, సేవల రంగంలో 12.70 శాతం వృద్ధి నమోదైందని వివరించారు. అక్వా రంగంలో 6.61 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో 31.77 శాతం వృద్ధి నమోదైందన్నారు.

-14.28 శాతం పెరిగిన విద్యుత్ వినియోగం

విద్యుత్ ఉత్పత్తి 24,248 మిలియన్ యూనిట్ల నుంచి 28,664 మిలియన్ యూనిట్లకు పెరిగిందని, విద్యుత్ వినియోగం 14.28 శాతం పెరిగిందని అధికారులు తెలిపారు. ఇక పారిశ్రామిక ఉత్పత్తిలో తొలి త్రైమాసికంలో రూ.1,13,638 కోట్ల జీవీఏ నమోదైందని, సేవల రంగంలో 2026--27 తొలి త్రైమాసికానికి రూ.1,60,107 కోట్ల జీవీఏ నమోదైందని వివరించారు. జీఎస్టీ ఆదాయంలోనూ 18 శాతం మేర పెరుగుదల నమోదైందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టాస్క్‌ఫోర్స్ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని తెలిపారు. ఇప్పటివరకు జరిగిన 20 రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాల్లో 359 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామని, రూ.13.85 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు, 10.6 లక్షల ఉద్యోగాలు వచ్చేలా ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎస్ఐపీబీ సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో ఇప్పటికే 160 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని, రూ.4.03 లక్షల కోట్ల పెట్టుబడులతో 5.9 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఎస్ఐపీబీలో అనుమతులు పొందిన ప్రాజెక్టులను వేగంగా గ్రౌండ్ చేసేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టుల ప్రారంభ తేదీలను కూడా ఖరారు చేయాలని, ప్రాజెక్టులు గ్రౌండ్ కావడంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని ఆదేశించారు.

-ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం

రాష్ట్రంలో ప్రస్తుతం తయారీ, సేవలు, వాణిజ్య రంగాల్లో 23.85 లక్షల ఎంఎస్ఎంఈలు ఉన్నాయని అధికారులు తెలిపారు. 175 ఎంఎస్ఎంఈ పార్కులకు గాను ఇప్పటికే 138 పార్కులకు ఆమోదం లభించిందని, 22 పార్కులు ప్రారంభమయ్యాయని, మిగతా 116 పార్కులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. వీటి ద్వారా రూ.2,036 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉండగా, 31,163 మందికి ఉద్యోగాలు లభించే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది పెట్టుబడుల సదస్సులో భాగంగా విశాఖ, కాకినాడ, అమరావతి, అనంతపురం, తిరుపతిలో సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు అక్టోబరులో ప్రాంతీయ కాన్ఫరెన్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పెట్టుబడులను మరింతగా ఆకర్షించేలా నవంబరులో 2026 భాగస్వామ్య సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న హెలిప్యాడ్‌లను నోటిపై చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వీటిని పర్యాటక రంగంతోనూ అనుసంధానించే అవకాశం ఉంటుందని సూచించారు. జిల్లా కేంద్రాల్లో నైట్ ల్యాండింగ్ ఫెసిలిటీలను ప్రారంభించేలా కేంద్రం నుంచి అనుమతులు పొందేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఆర్వోబీలు, ఆర్యూబీల నిర్మాణానికి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాల్లో అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక వసతుల పురోగతిని సమన్వయం చేస్తూ లక్ష్యాలను వేగంగా సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.




## సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టుకు రూ.1కోటి నిధులను మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం

- సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టుకు తక్షణం పెండింగ్ నిధులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబుకు ,
- కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా లేఖ ద్వారా విన్నవించిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి
- పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో
- తక్షణం రూ. 1కోటీ నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు,మంత్రి నారా లోకేష్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి

పుట్టపర్తి, కదిలించే వార్త, సెప్టెంబర్ 10 :

పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టుకు రూ.1 కోటి నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. నియోజక వర్గంలోని ప్రజలకు సురక్షితమైన, నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు ఎంతో కీలకమని ఎమ్మెల్యే సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ,మంత్రి నారా లోకేష్ బాబు గారి దృష్టికి తీసుకెళ్లగా,వారు వెంటనే స్పందించి తక్షణం ఈ ప్రాజెక్టుకు రూ.1 కోటి నిధులను మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి కూటమి ప్రభుత్వానికి ,సీఎం,డిప్యూటీ సీఎం,నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎంఎల్ఏ పల్లె సింధూర అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే సింధూర రెడ్డి తెలిపారు. సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయడంపై నియోజకవర్గ ప్రజలు, సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే సింధూర రెడ్డికి మరియు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ,ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## కలెక్టర్ల కాన్ఫరెన్సులో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా, శాప్ ఎండీ భరణిలను అభినందించిన సీఎం చంద్రబాబు.










అమరావతి, కదిలించే వార్త, సెప్టెంబర్ 10 :

డీఎస్సీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టి... వాస్తవాలు వివరించారంటూ ఇద్దరు మహిళా అధికారులకు కితాబు. సమంవంతంగా డీఎస్సీని నిర్వహించాం దాన్ని చెప్పుకోవాలి... దానిపై విమర్శలు వస్తే ప్రజలకు వాస్తవాలు వివరించాలన్న సీఎం చంద్రబాబు. ఈ బాధ్యతలను మహిళా అధికారులు నిర్వర్తించారన్న ముఖ్యమంత్రి.





Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710